ANDHRA JYOTI VIJAYAWADA Regd No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

★★★★ Telephones 74212 74343

సంపుటి 16
సంచిక 168

విజయవాడ, డిసెంబరు 20, 1975 శనివారం

6 పేజీలు
25 పైసలు

ఇమిటాల్ (రెడ్ లేబిల్)

మాచే ఆయూర్వేదీయబడుచున్న రెడ్విటాల్ పేరు మార్చి "ఇమిటాల్"(రెడ్ లేబిల్)గా మార్కెటు చేయుచున్నాము ఆకలిని జీర్ణశక్తిని కలిగించుటకు బలము చేకూర్చును.

220 మి లి సీసా రు 7-50

ఇండియన్ మెడిసిన్ సేల్సు హౌస్,
దూబగుంట నివాస్ — విజయవాడ – 2

స్టాకిస్టు ఆయుర్ధాం మెడికల్ హాల్ కోఠి హైదరాబాద్ 1

కావలెను

పేరెన్నికగన్న ఉత్పత్తిదారులచే తయారుచేయబడిన

విస్కీ, బ్రాందీ, బీరులను

ఆంధ్ర కోస్తా జిల్లాలలో విక్రయించుటకు వ్యాపారానుభవముగల లైసెన్సు డీలర్ల నుండి జిల్లావారీగా డిస్ట్రిబ్యూటర్లుగా నియమించుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి

Contact Managing Director,
P B No 382 Governerpet VJA-520 002

జిల్లా పరిషత్తుల, సమితుల అధ్యక్షుల అధికారాలు తగ్గించే యోచన

ఒకటి, రెండు రోజులలో రాష్ట్రప్రభుత్వం ఆర్డినెన్సును జారీచేసే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19— జిల్లా పరిషత్తుల అధ్యక్షులకు, పంచాయతీ సమితుల అధ్యక్షులకు, అప్పగించిన కొన్ని అధికారాలను ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒకటి రెండు రోజులలో ఒక ఆర్డినెన్సును జారీచేయడం సంభవమని తెలుస్తున్నది.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు, సర్పంచులు ప్రస్తుత పదవీకాలాన్ని మరొకసారి పొడిగించడం సాధ్యంకాదు కనుక ప్రస్తుత పదవీకాలం ముగియగానే ఈ సంస్థల నిర్వహణకై రాష్ట్రప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం తలపోస్తున్నది.

సమితి అధ్యక్షుల పదవీకాలం వచ్చే నెల 16వ తేదీలో ముగుస్తుంది. పంచాయతీ అధ్యక్షుల, సర్పంచుల పదవీకాలం వచ్చే జూన్ నెలాఖరువరకే ముగుస్తుంది. పరిషత్తుల పదవీకాలం వచ్చే ఫిబ్రవరి నెలలో ముగుస్తుంది.

టేబర్ల బదిలీల విషయంలోను, మరికొన్ని ఇతర అంశాలవిషయంలోను సమితుల అధ్యక్షులు తమ అధికారాలను స్వతంత్రంగా వినియోగించలేదన్న అభిప్రాయం ప్రభుత్వానికి కలిగినదృష్ట్యా ఈ అధికారాలను ఉపసంహరించడం కూడా జరగగలదని తెలుస్తున్నది.

శ్రీ జయప్రకాశ్‌కు వినోబాభావే సందేశం

వార్ధా, డిసెంబర్ 19— బొంబాయి నుంచి ఇక్కడకు వచ్చి, రెండు రోజుల పాటు తనతో చర్చలు జరిపిన సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. జోషీ ద్వారా ఆచార్య వినోబాభావే బొంబాయిలో వున్న శ్రీ జయప్రకాశ్ నారాయణకు ఒక సందేశాన్ని పంపినట్లు తెలుస్తున్నది.

ఈ నెల 25వ తేదీ నుంచి ఇక్కడ జరిగే భూదానోద్యమ రజతోత్సవాలకు శ్రీ జయప్రకాశ్ అస్వస్థత కారణంగా హాజరు కాలేరని తెలుస్తున్నది.

ఈ ఉత్సవాలను మనసారా జరపడానికై ఇక్కడ చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

జార్జి బుష్‌కు సి. ఐ. ఎ. డైరెక్టరీ పదవి

అమెరికా సెనెట్ సాయుధ దళాల సబ్ కమిటీ ఆమోదం

వాషింగ్టన్, డిసెంబరు 19— సి. ఐ. ఎ. నూతన డైరెక్టరుగా జార్జిబుష్‌ను ప్రెసిడెంట్ ఫోర్డ్ నియమించడాన్ని అమెరికా సెనెట్ సాయుధదళాల కమిటీ నిన్న ఆమోదించింది.

వచ్చే ఏడాది జరుగనున్న అధ్యక్ష ఎన్నికలలో ఉపాధ్యక్ష పదవికి బుష్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించబోనని ఫోర్డ్ చివరి నిమిషంలో కమిటీకి ఇచ్చిన హామీ అనంతరం ఈ ఆమోదం లభించింది.

మలేరియా మందు ధర తగ్గింపుకు చర్యలు

న్యూఢిల్లీ డిసెంబరు 19— మలేరియా నివారణకు ఉపయోగించే క్లోరోక్విన్ టాబ్లెట్లు మాత్రం ధర ఈ సంవత్సరంనిర్ణయించకంటే తక్కువగావుంటుంది

కడచిన సంవత్సరం కుదుర్చుకొన్న ధరకంటే(వెయ్యి మాత్రలకు) ఈ సంవత్సరంధర 20 రూపాయలు తక్కువ

దేశంలో కొన్ని ప్రాంతాలలో మలేరియా తిరిగి తలయెత్తిన దృష్ట్యా కోటి 50లక్షల వ్యయంతో 205కోటి మాత్రల కొనుగోలుకు ప్రభుత్వంఆర్డరు పంపింది.

ఫ్రెంచి విదేశ వాణిజ్య మంత్రి నోర్బర్ట్ సెగార్డ్ మొన్న భారత ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంను ఢిల్లీలో కలుసుకున్నప్పటి చిత్రం

సౌరజ్వాలలకు, మూర్ఛలకు సంబంధం

బండీపూర్, డిసెంబరు 19— సూర్యునిలో జ్వాలలు, అయోనోస్ఫియర్‌లో జియోమాగ్నెటిక్ కల్లోలం పరిణామంగా మూర్ఛ వ్యాధి గ్రస్తులకు ఫిట్స్ వస్తూవుంటాయి. ఈ విషయం ఆలిండియా రేడియోలో ఇంజనీర్‌గా పనిచేసిన శ్రీ వెంకటరామన్ జరిపిన పరిశీలనలో ధ్రువపడింది. ప్రతి వంద కేసులలో 85 ఈ విషయాన్ని ధ్రువపర్చాయి

ఆయన ప్రస్తుతం మెల్‌బోర్న్‌లోని కోలిన్‌డ్ బెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో విజిటింగ్ లెక్చరరుగా పని చేస్తున్నారు.

నాడీ మండలానికి సంబంధించిన వైద్యుల అఖిలభారత సంఘం రజతోత్సవ సభలో "మూర్ఛ—సూర్యగోళంలో మార్పులు" అన్న అంశంపై ఆయన పత్రాన్ని సమర్పించుతూ తన పరిశీలన విషయాలను వెల్లడిచేశారు

ఆ సభ ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్నది.

ఇండియాలోని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ వి. రామమూర్తి సహకారంతో తాము చేసిన పరిశీలనలు 144 కేసులలో 98 సందర్భాలలో సూర్యగోళంలో ప్రేలుడుల సందర్భంగాను, 24 మందికి జియోమాగ్నెటిక్ కల్లోలాల సమయంలోను ఫిట్స్ వచ్చినట్టు, సూర్యగోళంలో మార్పులు వాటిలోని కొంతసేపటికి రోగులలో ఇతర అవస్థలకు కల్గినవని శ్రీ వెంకటరామన్ అన్నారు.

రోగి కిరీటంచుట్టూ తగినంత అయస్కాంతమండలాన్ని సృష్టించడం ద్వారా ఫిట్ రాకుండా చేయవచ్చునని. సాధ్యమైతే రోగి ధరించే వస్త్రాలలో ఆ మండలాన్ని నిర్వరతపచ్చునని, అదే సమయంలో బలహీనంగా వున్న ఈ అయస్కాంత క్షేత్రాన్ని ఇతర ఎర్పాట్లవల్ల బలపర్చవచ్చునని కూడా సూచించారు.

గోదావరి జలాల సమస్యపై ఢిల్లీలో ముఖ్యమంత్రుల చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19— గోదావరి నదీజలాల వంపిణీ సమస్యపై ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేటి ఉదయం రెండుగంటల పాటు చర్చలు జరిపారు.

ఈ నదీజలాలను ప్రయోజనకరంగా వివిధ రాష్ట్రాలు వినియోగించుకొనడానికి గాను ఒప్పందాన్ని సాధించడానికై కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

గత జూలై 19 వ తేదీన ఈ ముఖ్యమంత్రులు ఢిల్లీలో సమావేశం జరిపిన అనంతరం విడివిడిగా ఆయా రాష్ట్రాలు ఒప్పందాలను కుదుర్చుకొనడం జరిగింది. సంబంధిత రాష్ట్రాలమధ్య కుదిరిన ఈ ఒప్పందాల విషయం కూడా నేటి ఉదయం చర్చలో ప్రస్తావనకు వచ్చింది.

వచ్చే పార్లమెంటు ఎన్నికలలో లోకసభసీట్లు 542కు పెంపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19— వచ్చే పార్లమెంటు ఎన్నికల తర్వాత ఏర్పడే లోకసభలో 542స్థానాలుంటాయి. ప్రస్తుతం వున్న సంఖ్యకన్న ఇవి 20సీట్లు ఎక్కువ. ఈ 542 లో 525 స్థానాలు 22 రాష్ట్రాలకు, 17 స్థానాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. నియోజకవర్గాల పునర్విభజనపై విన్న విడుదలైన అధికార ప్రకటనలో ఈ వివరాలు తెలియాయి.

1962లో లోకసభ సంఖ్య 494 అన్నమాట నిజమైనప్పటికి నియోజకవర్గాల పునర్విభజన, రాష్ట్రాల పునర్విభజనవల్ల సంఖ్య పెరిగింది

నియోజకవర్గాల పునర్విభజనవల్ల రాష్ట్రాల అసెంబ్లీలలో కూడా సీట్ల సంఖ్య పెరిగింది. కొన్ని అసెంబ్లీలలో తగ్గుదల వేల స్థానాలుంటాయి. 1962 లో అవి 3196, 1967 లో 3563 వుండేవి.

లోకసభలోని 542 సీట్లలో 78 స్థానాలు షెడ్యూల్డు కులాలకు, 38 స్థానాలు షెడ్యూల్డు జాతులకు ప్రత్యేకించారు.

1962లో రాష్ట్ర అసెంబ్లీలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో షెడ్యూల్డు కులాలకు 475, షెడ్యూల్డు జాతులకు 222 స్థానాలు వుండేవి. అవి 1967 నాటికివచ్చేసరికి 503, 262కు, తాజాగా నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత 539, 282కు పెరిగాయి

రిజర్వుడ్ స్థానాలు ఎక్కువగా వున్న రాష్ట్రం మధ్యప్రదేశ్. అక్కడ షెడ్యూల్డు కులాలు, జాతులకు 106 సీట్లు రిజర్వు చేశారు. ఆ తర్వాత స్థానాలు 90 సీట్లతో యు. పి. కి., 76 సీట్లతో పశ్చిమ బెంగాల్‌కు, 74సీట్లతో బీహార్‌కులభిస్తాయి.

"ట్రాఫిక్ పోలీసులుగా విజయవాడలో ఆడవారిని నియమించారట

"యాక్సిడెంట్లు ఎక్కువ అవుతాయో, తగ్గుతాయో చూడాలి."

షిల్లాంగ్ ఒప్పందానికి నాగ శాంతి సంఘం సమర్థన

కోహిమా, డిసెంబరు 19 — నాగాలాండ్ లో శాంతిస్థాపన విషయంలో కేంద్ర ప్రభుత్వానికి, అజ్ఞాత నాగావర్గానికి మధ్య జరిగిన శాంతి ఒప్పందాన్ని పూర్తిగా బలపరచాలని నాగా శాంతి సంఘం నిర్ణయించింది.

రెండు రోజులపాటు జరిగిన ఈశాంతి సంఘం సమావేశాలు నిన్న ముగిశాయి.

ఈ శాంతి ఒప్పందాన్ని అమలుజరపడం నాగా సమస్యపై తుది పరిష్కారాన్ని సాధించడానికి ఉద్దేశించిన చర్యలను సాధ్యమైనంత త్వరితో పూర్తిచేయడం అవసరమని కూడా ఈ సంఘం తీర్మానించింది.

ఈ సమావేశంలో నాగాలాండు, మణిపూరు ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

జనవరి 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

ముఖ్యమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 18— ఆంధ్రప్రదేశ్ శాసన సభల సమావేశాలు వచ్చే నెల 21వ తేదీన ప్రారంభమై 70 రోజులపాటు జరుగగలవని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వెల్లడించారు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 20 ఆర్డినెన్సులను జారీ చేసింది. వీటిని శాసనసభ మొదట చేపట్టగలదని ఆయన అన్నారు.

నిన్న విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ వెంగళరావు ఈ విషయం వెల్లడించారు.

అమెరికాలో జనరల్‌వర్కర్ మరియు టైనోకాలజీలో స్పెషలైజేషను పూర్తిచేసుకొని 20-12-75న ఒక నెల విశ్రాంతికై స్వదేశానికి వస్తున్న డాక్టరు మాలెంపాటి శ్రీహరిరావు, డాక్టరు ఇందిరా ప్రియదర్శిని దంపతులకు హైద్రాబాద్‌లో మా సుస్వాగతం! ఇట్లు

బంధుమిత్రులు

మమత షో రూమ్
గ్వాలియర్ సూటింగ్
గుడివాడ. ఫోన్: 603.

ఆంధ్రప్రదేశ్ దెలం-చెఱకు ఉత్పత్తిదారుల మహాసభ

మంగళగిరి – గుంటూరు జిల్లా

ది 22-12 75 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు
కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఆవరణలో

అర్థిక శాఖా మంత్రి
గౌ॥ శ్రీ పిడతల రంగారెడ్డిగారు
మహాసభను ప్రారంభించెదరు. ఇట్లు,

పిలాదిగా రైతులు పాల్గొని ప్రార్థన. ఆహ్వాన సంఘం

నేడే (20-12-1975) ఉ గం.11-46 లకు
ప్రారంభం
గుంటూరు - చాదరి బిల్డింగ్, జిన్నా టవర్
సూటింగ్, షర్టింగ్, తీరలు & డ్రెస్ మెటీరియల్స్‌కు
ఆంధ్రలో మొట్టమొదటి మిల్స్ రిటైల్ షో రూం

VIMAL

ఆర్ సి టెక్స్
విమల్ రిటైల్ షో రూమ్

ప్రారంభకులు శ్రీ జె. వి. జడ్ (రాష్ట్ర మంత్రులు)
శ్రీ వి. ఇంతియాజ్, ఎం.పి.

ఎలమా పిల్చేరు గమనించగలము.

మార్కెట్ చౌక్ [illegible] నెం 20312
[illegible]

కాంగ్రెసు వైపుకు తిరిగి గుజరాత్ ప్రజల మొగ్గు

పంచాయతీ ఎన్నికలలో అధిక స్థానాలు కైవసం

అహమదాబాద్, డిసెంబరు 19— గుజరాత్ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి

నేటి మధ్యాహ్నం వరకు వెలువడిన ఫలితాలనుబట్టి 18 జిల్లా పరిషత్తులలో ఆరింటిలోను 182 పంచాయతీ సమితులలో 68 సమితులలోను కాంగ్రెసు మెజారిటీ స్థానాలను గెలుచుకున్నది.

బదు ప్రతిపక్షాల కూటమిగా పోటీ చేసిన ఫలితం రెండు జిల్లా పరిషత్తులను, 14 సమితులను మాత్రమే కైవసం చేసుకొనగలిగింది.

మిగిలిన 9 జిల్లా పరిషత్తులలో ఏడింటిలోను, ఆనేక సమితులలోను కూడా కాంగ్రెసుదే పైచేయిగా వున్నట్లు తెలుస్తున్నది.

సమితుల జిల్లా పరిషత్తులలోని మొత్తం స్థానాలలో మూడింట రెండు వంతుల స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిద్వారా ఎన్నికలు జరిపారని ఇటీవల కొత్త విధానాన్ని అమలు జరిపేసంతరం ఈ ఎన్నికలు జరుగుతున్నాయి.

నేటి మధ్యాహ్నం వరకు వికేంద్ర పంచాయతీ సమితులలో 2078 స్థానాలకు ఫలితాలు వెలువడిగా వాటిలో 1084 స్థానాలు కాంగ్రెసు అభిమాయి జిల్లా పరిషత్తులలోని 291 స్థానాలకు ఫలితాలు వెలువడగా వాటిలో 167 స్థానాలను కాంగ్రెసు గెలుచుకున్నది

ప్రస్తుతమాత్రం జిల్లాపరిషత్తులలో 100 స్థానాలకు సమితులలో 670 స్థానాలకు మాత్రమే గెలుచుకొనగలిగింది

ప్రధాని అభినందన

ఇటీవల గుజరాత్‌లో జరిగిన జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల ఎన్నికలలో విజయాన్ని సాధించినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హితేంద్ర దేశాయిని అభినందించారు

ఈ ఎన్నికల ఫలితాలు తెలియగానే ప్రధాని శ్రీమతి గాంధి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ [illegible] ద్వారా అభినందనలు తెలియజేశారు.

క్రమపద్ధతిలో ఫ్యాక్టరీలకు, బట్టీలకు చెరకు సప్లయి

రాష్ట్ర మంత్రి శ్రీ చొక్కారావు వివరణ

హైదరాబాద్, డిసెంబరు 19— రాష్ట్రంలోనివివిధదారఫ్యాక్టరీల జోన్స్‌లో విద్యుత్ బోర్డుతో చెరకును సరఫరా చేయించేందుకు లైసెన్సులను ప్రవేశపెట్టడంద్వారా పంచదార ఫ్యాక్టరీలకు, బెల్లం బట్టీలకు చెరకు సప్లయిని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ విషయాన్ని వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు నేడిక్కడి విలేకరులకు తెలియజేశారు

బెల్లంబట్టీలు పెట్టేవారు లైసెన్సులు పొందకుండగా ఆదేశించే ఉత్తర్వు సమంజసం ఏర్పడకేదేని ప్రభుత్వం జారీచేసినట్లు అయిన అన్నారు. అయితే హైదరాబాద్ ఫ్యాక్టరీ జోన్స్‌లో రాం, జోన్స్‌కాని బోర్డు విద్యుత్ సహకారంతో చెరకుసరఫరా(క్రషింగ్) తీరుడిలో ప్రస్తుతం నిమగ్నమై వున్నవారు లైసెన్సులకోసం పెట్టుకొన్న దరఖాస్తులపై ప్రభుత్వం నిర్ణయం గైకొనేలోగా యథావిధిగా పనులను కొనసాగించవచ్చునని కూడా శ్రీ చొక్కారావు పేర్కొన్నారు

యంత్రాల సహకారంతో క్రషింగ్ చేసుకొనడానికి ప్రభుత్వం అనుమతించినట్లు విద్యుత్‌బోర్డు అధికారులను తెలియజేసిన దృష్ట్యా కనెక్షను తీసివేయడం జరుగగలదని అయిన స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని షుగర్ ఫ్యాక్టరీ జోన్స్, నాన్ జోన్స్‌లో మొత్తం సుమారు ఏడు వేల ఎనర్జిక్షరీ బావులున్నాయని అయిన

రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకారం లైసెన్సులు మంజూరు చేసే అధికారులు తమ లైసెన్సు ఉత్తర్వులో పేర్కొనిన నియమనిబంధనలు మినహాయించి ఉత్పత్తిదారులు ఎప్పుడైనా ఉత్పత్తి చేయడమనేది పిలుపిచ్చారు.

THE ANDHRA BANK LTD

శరవేగంతో పురోగమనం
అభివృద్ధి పథకములో

ఆంధ్రా బ్యాంక్

తాండూరు (హైదరాబాద్ జిల్లా)

ది. 20-12-75 న 404 వ బ్రాంచి

ప్రారంభకులు: శాసన సభ్యులు, మంత్రి
శ్రీ యం. మానిక్‌రావు

అధ్యక్షులు: ప్రాంతీయ అభివృద్ధి కమిటీ చైర్మన్
శ్రీ సి. జగన్నాథరావు

★ ★ ★

సంగం జాగర్లమూడి (గుంటూరు జిల్లా)

ప్రారంభకులు: శ్రీమతి కె. లక్ష్మీ రఘురామయ్య
అఖిల భారత మహిళా సంఘం [illegible]

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ అండ్ సెంట్రల్ ఆఫీసు
హైదరాబాద్-500 001
చైర్మన్ కె. కె. నారాయణ్

1975 డిసెంబరు 20 శనివారం	1975 డిసెంబరు 21 ఆదివారం
శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర బ॥ విదియ: సా॥ 6-27 పునర్వసు: రా॥ 2 56 వర్జ్యం: మ॥ 2 14 నుంచి 3 48 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర బ॥ తదియ సా॥ 5 01 పుష్యమి రా॥ 2 02 వర్జ్యం: ఉ॥ 10 38 నుంచి 12 10 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కేరళ రాజకీయాలు

కొన్ని వారాలుగా కేరళ కాంగ్రెసుకు, కేరళలో అధికారంలో వున్న అయిదు పార్టీల ఫ్రంట్‌కు మధ్య జరుగుతున్న సంప్రతింపులు ఇప్పుడు ఫలించాయి. దీని ఫలితంగా ఈ నెల ఆఖరులోగా కేరళ కాంగ్రెసు ఫ్రంట్ మిశ్రమ ప్రభుత్వంలో చేరబోతున్నది.

కేరళకు సంబంధించినంతవరకు ఇది మంచి పరిణామమే. శ్రీ అచ్యుతమీనన్ ముఖ్యమంత్రిగా వున్న కేరళ మిశ్రమ ప్రభుత్వం ఇటీవలనే తన అయిదేళ్ళ అధికార కాలపరిమితిని జయప్రదంగా పూర్తి చేసింది కేరళలో ఇది అపూర్వ విషయం. ఆ రాష్ట్రంలో ఎన్ని మంత్రివర్గాలు వచ్చిపోయినవో లెక్కలేదు. సుస్థిర ప్రభుత్వానికి అది ఎన్నడు నోచుకోలేదు. అయిదేళ్ళు పూర్తిగా అధికారంలో వున్న మొదటి ప్రభుత్వం ఇప్పటి మిశ్రమ ప్రభుత్వమే.

దీన్ని పడగొట్టడానికి కడచిన అయిదేళ్ళలోను మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన గల ప్రతిపక్షం చాలా ప్రయత్నాలు చేసింది. కాని ఆ ప్రయత్నాలన్నిటిని తట్టుకుని, మిశ్రమ ప్రభుత్వం నిలబడింది. అయితే కొంతకాలం క్రిందట మిశ్రమ ప్రభుత్వంలో భాగస్వామిని అయిన ముస్లింలీగ్ నిలిపోవడంతో అది మరొకసారి ఒడిదుడుకులలో పడింది. దాని మెజారిటీ అనుమానగ్రస్తమైంది

ఈ పరిస్థితిలో కేరళ కాంగ్రెసు నిర్ణయం మిశ్రమ ప్రభుత్వానికి కొత్త బలం చేకూర్చగల దనడంలో సందేహం లేదు. ఈ పార్టీ ఇప్పటివరకు మార్క్సిస్టు నాయకత్వాన గల ప్రతిపక్షం ఫ్రంట్‌లో వుండేది. ఇటీవలి వరకు అధికారపక్షం పట్ల బద్ధవైరంతో వ్యవహరించింది కూడా. ఇప్పుడు తన వైఖరిని అది మార్చుకోనడానికి బహుశా మార్క్సిస్టు పార్టీ విధానాల పట్ల కలిగిన ఏవగింపు కారణమై వుంటుందని ఊహించవచ్చు. మార్క్సిస్టులు ప్రస్తుతం ఆ రాష్ట్రంలో నిస్సహాయ స్థితిలో వున్నట్టు తోస్తుంది శ్రీ మీనన్ మంత్రివర్గం కడచిన అయిదేళ్ళలో అనుసరించిన పెక్కు అభ్యుదయ విధానాలవల్ల, అమలుచేసిన సంస్కరణలవల్ల కూడా మార్క్సిస్టుల పలుకుబడి తగ్గినట్టు తోస్తుంది. అందువల్ల అధికార పక్షంలో చేరి నిర్మాణాత్మక విధానాలను అనుసరించడానికి కేరళ కాంగ్రెసు నిశ్చయించుకుని వుండవచ్చు.

కేరళ కాంగ్రెసుకు, ఫ్రంట్‌కు మధ్య సంప్రతింపులు సుదీర్ఘంగానే జరిగాయి. ఆ పార్టీ మిశ్రమ ప్రభుత్వంలో ఎన్ని స్థానాలివ్వాలి అన్నే ఎన్నికలలో ఎన్ని స్థానాలను కేటాయించాలి మొదలైన అంశాలు వివాదగ్రస్తమైనాయి చివరికి ఈ వివాదం విజయవంతంగా పరిష్కారమైంది. మంత్రివర్గంలో రెండు స్థానాలను కేరళ కాంగ్రెసు కివ్వడానికి నిర్ణయం జరిగినట్టు ముఖ్యమంత్రి శ్రీ మీనన్ చెప్పారు భాశీగావున్న స్పీకర్ పదవినికూడా ఆ పార్టీకే ఇవ్వవచ్చునని తెలుస్తున్నది.

ఈ ఒప్పందంతో ఈ సారి ఎన్నికలు జరిగినప్పుడు వాటిని అధికారంలో వున్న ఫ్రంట్ మరింత ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనడానికి అవకాశం కలుగుతున్నది. మార్క్సిస్టు పార్టీ బలం మరింతగా తగ్గిపోయినా కూడా ఆశ్చర్యపడనక్కరలేదు.

ప్రెస్ కౌన్సిల్‌కు ఢిల్లీ హైకోర్టు ఆదేశం

పర్గిస్ కేసులో ఇంజంక్షన్ ఉత్తర్వుపొడిగింపు

న్యూఢిల్లీ డిసెంబరు 19—పర్గిస్ కేసులో ప్రెస్ కౌన్సిల్ తీర్పు చెప్పడం, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరుగరాదంటూ ఈనెల 12 వతేదీన జారీచేసిన తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వును ఢిల్లీ హైకోర్టు నేడు పొడిగించింది.

ఈ కేసు కోర్టువిచారణ పూర్తయేవరకు ఈ ఇంజంక్షన్ ఉత్తర్వు కొనసాగగలదని నేడు తీర్పునిచ్చడం జరిగింది.

సంగ్రహ వార్తలు

200 కోట ఏళ్ళ కిందటే భూమిపై ప్రాణికోటి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19— రెండు వందలకోట్ల ఏళ్ళక్రిందటేభూమిపైప్రాణికోటివున్నట్టు రష్యాజీవశాస్త్రవేత్త బోరిస్ టి మోవిల్ తెలియజేశారు ఉక్రెయిన్‌లో ఆయన కీలోబిల్లి లోయ నుంచి తీసిన మట్టిపై జరిపిన ప్రయోగాలలో ఈ విషయం వెల్లడైనట్లు సోవియట్ వార్తాసంస్థ పేర్కొన్నది

సోవియట్ చే మోల్నియా 2 ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, డిసెంబరు 19— సోవియట్ యూనియన్ గత బుధవారం "మోల్నియా-2" అనే వార్తా ప్రసార ఉపగ్రహాన్ని ప్రయోగించినట్టు టాస్ తెలియజేసింది.

దూరప్రాంతాలకు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలు కల్పించడం కోసం ఈ ప్రయోగాన్ని నిర్దేశించారు.

పిమోగా సమీప గ్రామంలో ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

షిమోగా, డిసెంబరు 19— హేసరి అనే గ్రామంలో గంగమ్మ అనే స్త్రీ ఒకే కాన్పులో ముగ్గురు శిశువులను ప్రసవించినట్టుఇక్కడుని అరణ్యంగా అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది. తల్లి, ముగ్గురు పిల్లలు పూర్తి ఆరోగ్యంతో వున్నారు.

బీరూట్ శివార్లలో అలర్లు: తొమ్మిదిమంది మృతి

బీరూట్, డిసెంబరు 19— బీరూట్ శివార్లలో నిన్న జరిగిన లూటీలు, దొంగతనాలు, వీధి పోరాటాలలో తొమ్మిది మంది మరణించారు. 18 మందికి గాయాలు తగిలాయి. ప్రత్యర్థి వర్గాలు మెషీన్ గన్‌లతో కాల్పులు జరిపాయి.

శ్రీ నంబియార్ మృతి

మద్రాసు, డిసెంబరు 19— ప్రముఖ రాజ్యాంగ న్యాయవేత్త శ్రీ ఎమ్.కె.నంబియార్ నిన్న ఇక్కడ మృతిచెందారు.

ఆయనకు భార్య, నలుగురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

తూర్పు టిమోర్ అంతర్యుద్ధంలో జకర్తా సైనిక జోక్యం

స్వాతంత్ర్యం రాకముందే అధికారం కోసం వివిధ రాజకీయపక్షాల అంతర్యుద్ధం కొనసాగిస్తున్న సమయంలో తూర్పు టిమోర్‌పై కడచిన ఏడవరోజు తెల్లవారుఝామున ఇండోనీషియా అకస్మాత్తుగా దాడిజరిపి రాజధానినగరం డిలీని స్వాధీనం చేసుకుంది

హిందూమహా సముద్ర ప్రాంతంలో ఇండోనీషియా దీవుల వరసలో వున్న తూర్పు టిమోర్ దాదాపు నాలుగు సంవత్సరాలుగా పోర్చుగీసు పాలనక్రింద మగ్గుతున్నది స్వాతంత్ర్యం కోసం తూర్పు టిమోర్ ప్రజలు కొంతకాలంగా పాయదర పోరాటం కొనసాగిస్తున్నారు

1974 ఏప్రిల్‌లో పోర్చుగల్‌లో తిరుగుబాటు జరిపి అధికారం హస్తగతం చేసుకున్న వైద్య కాదికార వర్గం తన వలస దేశాలకు స్వాతంత్ర్యం యిస్తామని ప్రకటించింది. కొన్ని దేశాలకు తేదీలను కూడా ప్రకటించింది. తూర్పు టిమోర్‌కు రెండు సంవత్సరాల గడువు నిర్ణయించి, దశలవారీగా దశలవారీగా స్వాతంత్ర్యం ఇవ్వడానికి ఏర్పాటులు సాగుకూలం ఏర్పరచాలని కోరింది.

తూర్పు టిమోర్ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న రాజకీయ పక్షంలో వివిధ సమాజ్య "ఫ్రెటిలిన్" ముఖ్యమైంది. తమ దేశానికి వెంటనే సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం ఈ సమాజ్య పోరాడుతున్నది. వెంటనే స్వాతంత్ర్యం ప్రకటించాలని అది కోరింది. ఈ సమాజ్యకు సుశిక్షితులైన 50 వేల మంది సైనికులు కూడా వున్నారు.

రెండవ ప్రధాన రాజకీయపక్షం డెమోక్రటిక్ యూనియన్ (డి.యు.టి.) తమ దేశాన్ని ఇండోనీషియాలో విలీనం చేయాలన్నది ఈ పార్టీ ఆశయం. మూడవది "అపొడెట్". ఈ పార్టీ కూడా తమ దేశం ఇండోనీషియాలో విలీనం కావాలనే కోరుతున్నది. ఇవిగాక, ఆ విధంగా కోరేవి మరిరెండు చిన్నపక్షాలు కూడావున్నాయి.

ఈ నాలుగు పక్షాలకు మొదటినుంచి ఇండోనీషియాలోని సుహార్తో ప్రభుత్వం ప్రోత్సాహం వుంది.

స్వాతంత్ర్యం ప్రదానం చేస్తానని పోర్చుగల్ ప్రకటించడంతో అధికారం కోసం ఫ్రెటిలిన్‌కు ఇతర పక్షాలకు మధ్య అంతర్యుద్ధం తీవ్రమైంది.

గత ఆగస్టు 10వ తేదీన డి.యు.టి. తిరుగుబాటు జరిపి విమానాశ్రయాన్ని, కమ్యూనికేషన్ కేంద్రాన్ని ఆక్రమించుకుంది. ఇండోనీషియాలో విలీనం కావాలని కోరుతున్న ఈ పార్టీ తన పాత విధానాన్నిమార్చుకుని దశలవారీగా స్వాతంత్ర్యం యివ్వాలని ప్రకటించింది

ఇది పరోక్షంగా తీసుకుని ఫ్రెటిలిన్ గత నవంబరు 28వ తేదీన తూర్పు టిమోర్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించి రాజధాని డిలీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది దేశంలో ఎర్రస్థితులు మెరుగుపరచడానికి తోడ్పడ వలసిందని మిగిలిన రాజకీయ పక్షాలను విజ్ఞప్తి చేసింది

దీనితో దేశంలో అంతర్యుద్ధం పరాకాష్ఠ తీవ్రమైంది

టిమోర్ దీవిలోని పశ్చిమ భాగం ఇండోనీషియా ప్రాంతం ఎప్పుడైతే అంతర్యుద్ధం తీవ్రమైందో మిగిలిన నాలుగు పక్షాలకు చెందినవారు వారి అభిమానులు పశ్చిమ టిమోర్‌లోని కొండి శీకులుగా వలసపోయారు. అది స్థావరంగా చేసుకుని యుద్ధం కొనసాగించడం ప్రారంభించారు. ఇండోనీషియా ప్రభుత్వపు మద్దతు వారికి పూర్తిగా లభించింది. తమ దేశ భద్రత కోసం దాడి జరిపినదని చెప్పి పోర్చుగల్ ప్రభుత్వం ఇండోనీషియాతో దౌత్య సంబంధాలను రద్దు చేసుకున్నది ఇండోనీషియా దురాక్రమణకు ఒడిగట్టిందని ఆరోపించింది తక్షణం సైన్యాలను ఉపసంహరించాలన్నది

డిలీ చుట్టుపట్ల ప్రాంతాలనుంచి ఫ్రెటిలిన్ పక్షులు పశ్చిమంలోవున్న కొండల ప్రాంతాలకు తప్పుకున్నారు తమ దేశ స్వాతంత్ర్యం కోసం చివరికంటా పోరాడతామని ప్రకటించారు.

విపరాలు

తూర్పు టిమోర్ జనాభా దాదాపు అరుదులక్షలు. వైశాల్యం 7883 చదరపు మైళ్లు ఆస్ట్రేలియాకు వాయవ్యంగా 360 మైళ్ళ దూరంలో వుంది. ఉత్తరాన ఇండోనీషియాకు చెందిన లోర్సియా వెలిలిన్ దీవులున్నాయి. వ్యవసాయం ప్రధాన వృత్తి. మొక్కజొన్న, బియ్యం ఎక్కువగా పండిస్తారు ఎగుమతులకూడా ఎక్కువ, కాఫీ ప్రధాన వాణిజ్య సంపద.

ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం పరిపాలన వ్యవహారాల సంఘం. సర్వసభ్య సమావేశం ఇండోనీషియా తర్యమణిండిస్తూ తీర్మానం చేయాలి. ఆ దేశంనుంచి తక్షణం సైన్యాలను ఉపసంహరించాలని కోరాయి.

ఈ తీర్మానాన్ని సోవియట్ యూనియన్, చైనా, బలపర్చాయి. అమెరికా, బ్రిటన్‌లు ఓటింగులో పాల్గొనలేదు.

ఆ తీర్మానాలను భారతు చేయవలసిన పని లేదని ఇండోనీషియా విదేశాంగమంత్రి ఆదం మాలిక్ ప్రకటించారు. ఆ దేశంలో తమ సైనిక దళాలు లేవని, వున్నవి 'వలంటీరు' దళాలు మాత్రమేనని ప్రకటించారు.

తూర్పు టిమోర్ విషయంలో అమెరికా పనితీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా తటస్థంగా వుంటే, సోవియట్ యూనియన్ తీర్మానాలకు అనుకూలంగా ఓటు చేసింది. అంతేగాని ఇండోనీషియా తర్యమణ ఖండిస్తూ అంతకుముందు ఏ ప్రకటన చేయలేదు.

తమ కాళ్ళపై తాము నిలబడి, తమ తమ దేశాలను అభివృద్ధి చేసుకోడానికి కొత్త ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు కృషిచేస్తున్న వర్ధమాన దేశాలు అగ్రరాజ్యాల ఎత్తుగడలకు లొంగక తప్పదు. వర్ధమాన దేశాలలో చీలికలు రావడం, తద్వారా వాటి ఆశయాలు దెబ్బతినడం తప్పనిసరి అవుతుంది. తూర్పు టిమోర్‌లో ఇతరులు జోక్యానికి అవకాశం లేకుండా చేయవలసిన బాధ్యత వర్ధమాన దేశాలపై వుంది.

—కె. ఎస్.

అంతర్జాతీయరంగం

అన్ని పేటల్ ఇండోనీషియా నాలుగు యుద్ధనౌకలను సిద్ధంగా వుంచింది. సైన్యాన్ని అప్రమత్తతలో వుంచింది.

దేశంలో శాంతి నెలకొల్పడానికి తోడ్పడవలసిందని, స్వతంత్ర దేశంగా వర్ధిల్లడం తిరిగి వెనక్కి తిరుగుతుందని ఫ్రెటిలిన్ చేసిన మూతనను ఇండోనీషియా ప్రభుత్వం తిరస్కరించింది. రాజకీయ రంగంలోకాక, యుద్ధ రంగంలోనే సమస్య పరిష్కారం కాగలదని ప్రకటించింది.

దేశంలో శాంతి నెలకొల్పడానికి మిగిలిన నాలుగు పక్షాలు తమను ఆహ్వానించాయని, రక్తపాతం జరగకుండా అరికట్టడానికి, తమ దేశ భద్రత కోసమని చెప్పి గత ఏడవ తేదీ తెల్లవారుఝామున సెయ్యుమంది మెరైన్ దళాలతోను పారాచూట్ దళాలతోను దాడి చేసి ఇండోనీషియా ప్రభుత్వం తూర్పు టిమోర్ రాజధాని అయిన డిలీని, చుట్టుపట్ల ప్రాంతాన్ని ఆక్రమించుకుంది.

ఆ తరువాత, తూర్పు టిమోర్ స్వతంత్ర దేశంగా వుండాలో, ఇండోనీషియాలో విలీనం కావాలో నిర్ణయించే అధికారం ఆ దేశ ప్రజలదని, అందువల్ల, స్వతంత్రాభిప్రాయం తెలుసుకొనడానికి రెండుదేశాల ఆమోదాయోగ్యకింద "రిఫరెండం" జరపడానికి తోడ్పడవలసిందని పోర్చుగల్ ప్రభుత్వాన్ని ఇండోనీషియా కోరింది.

అయితే, ఆకస్మికంగా తమ దేశ భూభాగంపై ఇండోనీషియా దాడి జరిపిందని పోర్చుగల్ ప్రభుత్వం ఇండోనీషియాతో దౌత్య సంబంధాలను రద్దు చేసుకున్నది ఇండోనీషియా దురాక్రమణకు ఒడిగట్టిందని ఆరోపించింది తక్షణం సైన్యాలను ఉపసంహరించాలన్నది

డిలీ చుట్టుపట్ల ప్రాంతాలనుంచి ఫ్రెటిలిన్ పక్షులు పశ్చిమంలోవున్న కొండల ప్రాంతాలకు తప్పుకున్నారు తమ దేశ స్వాతంత్ర్యం కోసం చివరికంటా పోరాడతామని ప్రకటించారు.

విపరాలు

తూర్పు టిమోర్ జనాభా దాదాపు అరుదులక్షలు. వైశాల్యం 7883 చదరపు మైళ్లు ఆస్ట్రేలియాకు వాయవ్యంగా 360 మైళ్ళ దూరంలో వుంది. ఉత్తరాన ఇండోనీషియాకు చెందిన లోర్సియా వెలిలిన్ దీవులున్నాయి. వ్యవసాయం ప్రధాన వృత్తి. మొక్కజొన్న, బియ్యం ఎక్కువగా పండిస్తారు ఎగుమతులకూడా ఎక్కువ, కాఫీ ప్రధాన వాణిజ్య సంపద.

ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం పరిపాలన వ్యవహారాల సంఘం. సర్వసభ్య సమావేశం ఇండోనీషియా తర్యమణిండిస్తూ తీర్మానం చేయాలి. ఆ దేశంనుంచి తక్షణం సైన్యాలను ఉపసంహరించాలని కోరాయి.

ఈ తీర్మానాన్ని సోవియట్ యూనియన్, చైనా, బలపర్చాయి. అమెరికా, బ్రిటన్‌లు ఓటింగులో పాల్గొనలేదు.

ఆ తీర్మానాలను భారతు చేయవలసిన పని లేదని ఇండోనీషియా విదేశాంగమంత్రి ఆదం మాలిక్ ప్రకటించారు. ఆ దేశంలో తమ సైనిక దళాలు లేవని, వున్నవి 'వలంటీరు' దళాలు మాత్రమేనని ప్రకటించారు.

తూర్పు టిమోర్ విషయంలో అమెరికా పనితీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా తటస్థంగా వుంటే, సోవియట్ యూనియన్ తీర్మానాలకు అనుకూలంగా ఓటు చేసింది. అంతేగాని ఇండోనీషియా తర్యమణ ఖండిస్తూ అంతకుముందు ఏ ప్రకటన చేయలేదు.

తమ కాళ్ళపై తాము నిలబడి, తమ తమ దేశాలను అభివృద్ధి చేసుకోడానికి కొత్త ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు కృషిచేస్తున్న వర్ధమాన దేశాలు అగ్రరాజ్యాల ఎత్తుగడలకు లొంగక తప్పదు. వర్ధమాన దేశాలలో చీలికలు రావడం, తద్వారా వాటి ఆశయాలు దెబ్బతినడం తప్పనిసరి అవుతుంది. తూర్పు టిమోర్‌లో ఇతరులు జోక్యానికి అవకాశం లేకుండా చేయవలసిన బాధ్యత వర్ధమాన దేశాలపై వుంది.

—కె. ఎస్.

చిత్రసీమ

కోటిన్నర రూపాయల వ్యయంతో అన్నపూర్ణా స్టూడియోస్

హైదరాబాద్‌లోని జూబిలీహిల్స్‌లో దాదాపు కోటిన్నర రూపాయల వ్యయంతో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణా స్టూడియోస్‌ను నిర్మిస్తున్నారు.

ఈ సందర్భంగా మొన్న 16 వ తేదీన శ్రీ అక్కినేనిని అన్నపూర్ణా స్టూడియోస్ వద్ద కలిశాను. మధ్యాహ్నం మూడున్నరప్రాంతంలో స్టూడియోకు సందర్శకులు దూరంలో మెయిన్ రోడ్డును కలిపే ఒక బ్రిడ్జి నిర్మాణాన్ని పండు పెండలో

అన్నపూర్ణా స్టూడియోస్ అధినేత వర్యవేక్షిస్తున్నారు అక్కినేని. ఆయన ముఖంలో అలసట కనిపించడంలేదు. కార్యదీక్ష, పట్టుదల కనిపిస్తున్నాయి.

'మొత్తం ఎనిమిది ఫ్లోర్స్‌తో స్టూడియో నిర్మించదలచిన పథకానికి ప్రాతిపదికగా రెండు ఫ్లోర్స్ నిర్మాణం పూర్తయింది' అన్నారు అక్కినేని మొదటి ఫ్లోర్ పై పు దారితిస్తూ: మీ చిత్రాల షూటింగ్ ఎప్పటి నుంచి ప్రారంభమవుతుంది?' అన్న ప్రశ్నకు సమాధానంగా— 'జనవరి 15న స్టూడియో ప్రారంభోత్సవం. అదే రోజు సెన్సెటరీ చిత్రం కూడా ముహూర్తం. మార్చినాటికి సెన్సెటరీ పూర్తవుతుంది. ఏప్రిల్, మే— యీ రెండు నెలలూ నేను ఏ ఊరికో వెళ్ళి పూర్తి విశ్రాంతి తీసుకుంటాను. ఆ రెండు నెలలూ ఎవరైనా ఇయట నిర్మాతలు షూటింగ్ చేసుకుంటే స్టూడియోను వాళ్ళకు అప్పజెబుతాను. నేను విశ్రాంతి తీసుకుని తిరిగి రాగానే—అంటే జూలైలో 'బంగారు బొమ్మల' ప్రారంభమవుతుంది అన్నారు అక్కినేని.

80 అడుగుల వైశాల్యం

"మరొకవిశేషమేమిటంటే—ప్రతిఫ్లోర్ 80అడుగుల వైశాల్యంతో నిర్మిస్తున్నాం! ఇంత పెద్దఫ్లోర్స్ మద్రాసు స్టుడియోలలో కూడా లేవు" అన్నారు అక్కినేని ఫ్లోర్ లోపలిభాగం చూపిస్తూ.

ప్రకృతి అందాల మధ్య జూబిలీహిల్స్‌లో వైభవోపేతంగా నిర్మింపబడుతున్న అన్నపూర్ణా స్టుడియోస్ భాగ్యనగరానికి అందాలదవన్నె తెస్తుందనడంలో అతిశయోక్తి లేదేమో!!

—మిక్కిలినేని జగదీష్‌బాబు

విజ్ఞాన విశేషాలు

అంతరిక్షంలో "ఆర్యభట్ట"

భారత దేశం ప్రయోగించిన తొలి కృత్రిమ ఉపగ్రహం 'ఆర్యభట్ట' అంతరిక్షంలో వైజ్ఞానిక పరిశోధనలు జరపడం మొదలై ఎనిమిది నెలలైంది మన శాస్త్రవేత్తలు మెదట్లో "ఆర్యభట్ట"కు నిర్దేశించిన జీవితకాలం అయిదునెలలుమాత్రమే. అయితే, ఈ గడువు దాటిపోవడంలో ఈ ఉపగ్రహం మరొక రెండేళ్ళ దాకా విజయవంతంగా పనిచెయ్యగలదని ఆశిస్తున్నారు కృత్రిమ ఉపగ్రహ నిర్మాణంలో మన యువశాస్త్రవేత్తల సాంకేతికసామర్థ్యానికి మచ్చుతునక "ఆర్యభట్ట"

"ఆర్యభట్ట" బరువు 360 కిలోగ్రాములు అంటే చాలా బరువైన కృత్రిమ ఉపగ్రహం అన్నమాట. ఇందులో సూక్ష్మాతి సూక్ష్మమైన, సంక్లిష్టమైన అత్యంతాధునికమైన ఎలక్ట్రానిక్ పరికరాలు, సాధనాలు ఎన్నో వున్నాయి. ఆకర్షించేచోట తక్కువే అయినా ఉపగ్రహ సామర్థ్యాన్ని ఇవి బాగా పెంచాయి.

ఉపగ్రహం లోపలి ఉష్ణోగ్రత పరిమితులలోపలి సమంగా వుంటున్నది. ఇలా ఉష్ణోగ్రతను అదుపులో వుంచడం సామాన్యమైన విషయంకాదు. మన శాస్త్రవేత్తల నైపుణ్యానికి, సామర్థ్యానికి నిదర్శనం ఇది ఈ ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో రోజుకు 16 పాక్షు వగలు,రాత్రుల ప్రాంతాలగుండా తిరుగుతూవుంటుంది కాబట్టి ఉపరితల ఉష్ణోగ్రత సుమారు 100 సెంటిగ్రేడ్‌నుంచి మైనస్ 60 సెంటిగ్రేడ్ మధ్య మారుతూ వుంటుంది. ఉపగ్రహం లోపలి ఉష్ణోగ్రతను పరిమితుల లోపల ఉండడానికి మన శాస్త్రవేత్తలు అవలంబించిన పద్ధతి అంతరిక్ష పరిస్థితులను బాగా తట్టుకొన్నదనే చెప్పాలి.

"ఆర్యభట్ట" విద్యుదవసరాలు తీర్చడానికి మన శాస్త్రవేత్తలు దానిలో సౌరఫలకాలు (సోలార్ సెల్స్) నికెల్—కాడ్మియం బ్యాటరీలు అమర్చారు. సౌరఫలకాలు సూర్యరశ్మిని విద్యుచ్ఛక్తి (45 వాట్లు)గా మార్చి ఉపగ్రహానికి అందిచేస్తాయి. ఉపగ్రహం చీకటిలో వుండేప్పుడు నికెల్ కాడ్మియం బ్యాటరీలు విద్యుత్ సరఫరా జరుపుతాయి.

"ఆర్యభట్ట"కు భూమినుంచి ఆజ్ఞలు పంపించే పరికరాలు "ఆర్యభట్ట"నుంచి వివరాలు సేకరించే సాధనాలు చాలా బాగా పనిచేస్తున్నాయి. ఉపగ్రహానికి వివిధ రకాలకు చెందిన 35 ఆజ్ఞలు పంపించవచ్చు ఇందుకోసం మాస్కో సమీపంలో మన ఇంజనీర్లు ఒక కేంద్రాన్ని నిర్మించారు. దీనిని "కెలీ కమాండ్ స్టేషన్" అంటారు ఇప్పటికి ఇక్కడనుంచి 500 ఆజ్ఞలు పంపించారు ప్రతి ఆజ్ఞ ఉపగ్రహానికి అయిదురార్లు పంపిస్తారు

కనీసం మూడు తడవలైనా ఉపగ్రహం ఈ ఆజ్ఞను గుర్తిస్తే, అది ఆ ఆజ్ఞను అమలుపరిచిస్తుంది ఇదంతా 30 సెకన్లలో జరిగిపోతుంది

ఉపగ్రహంనుంచి వివరాలు సేకరించడానికి ఒక అత్యంతాధునికమైన పద్ధతిని ఉపయోగిస్తున్నారు ఈ పద్ధతిని "ఎల్స్ కోడ్ మాడ్యులేషన్" అంటారు ఉపగ్రహం పరిచేసే తీరుకు, ఉపగ్రహ లోపలి పరిస్థితికి సంబంధించిన వివరాలను ఈ పద్ధతి ఉపయోగించి ప్రసార తరంగాలుగా మారుస్తారు. ఇలా భూమికి ప్రసారమయ్యే వివరాలు క్లుప్తరూపంలో కంప్యూటర్ భాషలో వుంటాయి.

ఉపగ్రహం ఒక ప్రదక్షిణం పూర్తి చేసే సమయం యావత్తులో సేకరించినవివరాలను అత్యల్ప వ్యవధిలో భూ కేంద్రానికి ప్రసారం చేయవలసి వుంటుంది. ఉపగ్రహంలో ఈ ఏర్పాటు కూడా చేశారు సలభై విమిషాలలో సేకరించిన సమాచారాన్ని ఆర్యభట్ట నాలుగు నిమిషాలలో భూ కేంద్రానికి ప్రసారం చేస్తున్నది

ఇండియాలో ఎరువుల ఉత్పత్తికి అంతర్జాతీయ సంస్థచే 78.7 కోట్ల ఋణ సహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 19—దేశంలో ఎరువుల ఉత్పత్తి పెంపుదలకు ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 78.7 కోట్ల రూపాయలమేరకు ఋణసహాయం చేస్తుంది.

ఇటీవలి కాలంలో ఇండియాలో ఎరువుల వినియోగం బాగా పెరిగింది. అయినప్పటికీ ఇతర దేశాలలో పోల్చితే ఇండియాలో ఎరువుల వాడకం తక్కువనే చెప్పాలి. 1974-75 లో ఇండియా 27.4 లక్షల టన్నుల ఎరువులు వినియోగించాడు.

దేశంలో ఎరువుల ఉత్పత్తి 1953-54 నుంచి ఏడాదికి 16 శాతం చొప్పున పెరిగి 1974-75 నాటికి 15 లక్షల టన్నులకు చేరింది. అయితే దేశంలో వున్న ఎరువుల ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తి 26 లక్షల టన్నులు కాగా అసలు ఉత్పత్తి అందులో 68 శాతం మాత్రమే.

వ్యవసాయ రంగంలో నానాటికి పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి అనుగుణంగా ఎరువుల పరిశ్రమ విస్తరణకు ఇండియా పెద్దకార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో ప్రధానమైనది ప్రస్తుతం వున్న ఎరువుల ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తిని పెంచడం.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ యిచ్చే 78.7కోట్ల రూపాయల ఋణం ప్రస్తుతం వున్నఫ్యాక్టరీలలో ఉత్పత్తి 1979 నాటికి 85 నుంచి 90 శాతం వరకు పెరగడానికి వినియోగిస్తారు.

ఈ ఋణాన్ని ప్రస్తుతం వున్న పది ఎరువుల ఫ్యాక్టరీల ఉత్పత్తిలోగల అవరోధాలను తొలగించడానికి వినియోగిస్తారు.

సుప్రీం కోర్టులో శ్రీ రాజ్‌నారాయణ్ పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 19—1971లో రాయ్‌బరేలీ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోకసభకు శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికను ధృవపరుస్తూ సుప్రీంకోర్టు ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పును సమీక్షించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ పెట్టుకున్న దరఖాస్తును బెంచి తిరస్కరించింది. కొన్ని కారణాలవల్ల ఈ పిటిషన్ కొట్టివేస్తున్నట్టు జస్టిస్ కృష్ణయ్యర్ నేతృత్వంలోని బెంచి నేడు కొట్టివేసింది.

జస్టిస్ లేగ్ తీర్పులోని కొన్ని వ్యాఖ్యలను తొలగించాలని లేదా వివరణలు తెలపాలని కూడా శ్రీ రాజ్‌నారాయణ్ తమ దరఖాస్తులో కోరారు.

కర్నూలు జిల్లా గ్రామంలో కొట్లాట: ఒకని మృతి

హైదరాబాద్, డిసెంబరు 19— కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సమీపంలో కొంతమంది జిల్లాలు. కొడవళ్ళతో దాడి చేసి బోయ మరెప్ప అను వ్యక్తిని గాయపరచగా, అతను ఆతర్వాత ఆస్పత్రిలో మృతిచెందినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం చేరింది. పూర్వపు వైషమ్యాలే ఈ తగాదాకు కారణమని తెలుస్తున్నది.

రక్తపుమడుగులో మాజీ సంస్థానాధీశురాలి మృతదేహం

లక్నోలో దుర్ఘటన

లక్నో, డిసెంబరు 19—మాజీ సంస్థానాధీశురాలు జహీదాఇస్మాయిల్ తుతుమనియుల్లా మృతదేహం హజ్రత్ గంజ్ ప్రాంతంలోని ఆమె ఇంటిలో రక్తపుమడుగులో పడివుండగా నిన్న పోలీసులు కనుగొన్నారు. ఆమె వయస్సు 60 సంవత్సరాలు.

కేసు పరిష్కారానికి అవకాశాలున్నట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇంత వరకు అరెస్టులు జరుగలేదు.

లక్షదీవులకు చెందిన మాజీ సంస్థానాధీశుడు ఇస్మాయిల్ తుతుమనియుల్లాను పెళ్ళాడిన శ్రీమతి జహీదా గత పోషవారం అజ్ఞాతపారిగా కన్పించింది.

నిన్న ఉదయం పాలుపోసే వ్యక్తి ఇంటిలో ప్రవేశించి, సమాధానం రాకపోవడంతో, ఆమె తన్ని పడివున్నట్టు కనుగొన్నాడు.

జహీదా చేతులు వస్త్రాని తాడుతో కట్టి వేసి వున్నాయి. ఇంటి సింహద్వారం తెరచివుంది.

మృతదేహం దెబ్బతిని వుండడాన్ని బట్టి చూడడానికి 36, 40 గంటల ముందే చనిపోయి వుండవచ్చునని పోలీసులు చెప్పారు.

ప్రారంభంలో అక్కడ ధాన్యం నిల్వలు ఉంచేవారు లేక పట్టణంలో ప్రచారంచేసినకూడా అక్కడ అందరికి ధాన్యం నిల్వలు చేయడానికి అవకాశం ఇచ్చేవారు.

ఈ సంవత్సరం అలాంటి అవకాశం లేకుండాచేయడం చాల విచారకరం.

ప

ప్రపంచ ఆర్థిక సహకార మహా సభలో తీవ్ర విభేదాలు

ఎం. ఎల్. సి. శ్రీ తిరుపతిరావు మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 18— తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ రేమెళ్ల తిరుపతిరావు నేటి మధ్యాహ్నం సుమారు 1-15 గంటలకు గుండెపోటు వచ్చి ఇక్కడ కన్నుమూశారు.

ఆయన వయస్సు సుమారు 60 సంవత్సరాలు. స్వాతంత్ర్య సమరయోధుడు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

వారుగురు అల్లుళ్లకిరుగురు ఆయన కుమారుడు మరణించారు.

ఆయన భౌతిక కాయాన్ని కాకినాడకు 14 మైళ్ళ దూరంలో వున్న ఆయన స్వగ్రామం దుగ్గుదుడుకు తీసికెళ్ళారు.

ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో నడుస్తున్న పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్.బి.పి.బి. సత్యనారాయణరావు, శ్రీయుతులు చెరుకూరి వెంకటరత్నం, ఎం.వి.ఎస్. పద్మనాభం, యార్లగడ్డ సూర్యనారాయణమూర్తి, పలూరి రామకృష్ణచౌదరి, శ్రీమతి జి.కమలాదేవి, పాదవాల సత్తిరాజుతో సహా ఎలమంచిలి శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు, కాంగ్రెసు కార్యకర్తలు ఆయన మృతి చెందారన్న వార్త తెలియగానే, ఆయన నివాస భవనానికి వెళ్ళి తమ శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ వీరమాచనేని సంతాపం

స్వాతంత్ర్య యోధుడుగా కాంగ్రెసు కార్యకర్తగా ఎనలేని సేవలందించిన రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ తమ సంతాప సందేశంలో ప్రకటించారు "విజయాలతో, విలక్షణుల వ్యక్తి" అని ఆయన కొనియాడారు

ఆయన కొంతకాలం రాష్ట్ర శాసన సభ్యుడుగాను, పి.సి.సి సభ్యుడుగాను పనిచేశారు

శ్రీ బత్తిన శ్రద్ధాంజలి

శ్రీ తిరుపతిరావు మృతిపట్ల రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు తమ సంతాప సందేశంలో తెలియజేశారు.

ఆయన మృతితో తూర్పు గోదావరి జిల్లా కాకుండా, మొత్తం రాష్ట్రానికే తీరని నష్టమని శ్రీ సుబ్బారావు తమ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ లక్ష్మణదాసు శ్రద్ధాంజలి

శ్రీ తిరుపతిరావు మృతి తమకు దిగ్భ్రాంతి కలిగించిందని మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు తమ సంతాప సందేశంలో తెలియజేశారు. ఆయన మృతి జిల్లాకే కాకుండా, వ్యక్తిగతంగా తనకు నష్టమని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి సంతాపం

కాంగ్రెసు సంస్థలో శ్రీ తిరుపతిరావు ప్రముఖస్థాన వహించారని, ప్రజాస్వామిక పోరాటంపట్ల గట్టి విశ్వాసంకల వ్యక్తి అని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ సంతాప సందేశంలో తెలియజేశారు

ఎం. ఎల్. ఎ. సంతాపం

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ రేమెళ్ల తిరుపతిరావు మరణంపట్ల తమ గాఢ విచారాన్ని వ్యక్తం చేస్తూ, ఇదొక స్వభావం, ఉత్తమ లక్షణాలు గల ఒక నాయకుని కోల్పోయామని, ఆయన కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నామని గెదెనపల్లి నుంచి ఎం. ఎల్. ఎ. శ్రీ పంతం పద్మనాభం ఒక ప్రకటన చేశారు.

జమీగొల్వేపల్లి హరిజనవాడలో 5 పూరిళ్ళు దగ్ధం

గుడివాడ, డిసెంబరు 19— ఇక్కడికి ఆరుమైళ్ళ దూరంలోని జమీగొల్వేపల్లి హరిజనవాడలో మొన్న ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో అయిదు పూరిళ్ళు దగ్ధమయ్యాయి. గుడివాడనుంచి అగ్నిమాపకదళం ఇంజన్లు వెంటనే అక్కడికి వెళ్ళి పంటలను అదుపులోకి తెచ్చాయి.

పారిస్, డిసెంబరు 18— అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై ఇక్కడ జరుగుతున్న మహాసభలో కార్యకలాపాలను ఏవిధంగా విస్తరించాలనే విషయంపై ఆస్ట్రేలియా, యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాల మధ్య ప్రతిపాదనల పట్ల చెలరేగిన విభేదాల కారణంగా మహాసభ కార్యక్రమాలకి అంతరాయం ఏర్పడింది.

ఇంధనం, ముడి పదార్థాలు, అభివృద్ధి, కృషి ఆర్థిక సమస్యలపై వర్చల గురించి రెండు నెలల క్రితం నాటి సన్నాహక సమావేశం ప్రకటన కన్నా మరింత నిర్దిష్టంగా ఆదేశించాలని ఆస్ట్రేలియా కోరినది.

చర్చలకు నిర్దేశ సూత్రాలను నిర్దిష్టంగా రూపొందించడానికై ఈ మహాసభ ఏర్పాటు చేస్తున్న నాలుగు కమిషన్ల అధ్యక్షులు, మంత్రుల స్థాయి మహాసభ సహాధ్యక్షులు జనవరిలో సమావేశం కావాలని కూడా ఆస్ట్రేలియా కోరింది.

కమిషన్ల కార్యాకలాపాల సమన్వయానికై ఈ సమావేశం జరపవచ్చునని, అయితే చర్చల గురించి లోగడ గైకొన్న నిర్ణయాలను మార్చరాదని ఉమ్మడి మార్కెట్ ప్రతినిధివర్గం సూచించింది. ఆ విధంగా గత అక్టోబరు నాటి తమ వైఖరినే వారు పునరుద్ఘాటించారు.

నిర్ణీత కార్యక్రమానుసారం మహాసభ పరిశీలన సమావేశం నేడు జరిగి, మహాసభను ముగించవలసి వున్నది, కాని ఎనిమిది పారిశ్రామిక సంపన్న దేశాలు, 19 వర్ధమాన దేశాలు వేర్వేరుగా సమావేశమైనవి.

ఈ రెండు గ్రూపుల మధ్య వేరుగా, ఆ గ్రూపులలోని సభ్యులమధ్యకూడా అభిప్రాయభేదాలున్నాయి.

వర్ధమాన దేశాల గ్రూపులో ఆయిల్ ఉత్పత్తి దేశాల ప్రాబల్యాన్ని తదన్య దేశాలు విరిస్తున్నాయని భారత వర్గాల వారు తెలిపారు.

మహాసభ ఏర్పాటుచేసే నాలుగు కమిషన్లలో మూడింట సహాధ్యక్ష పదవులు కూడా ఆయిల్ ఉత్పత్తి దేశాలకే ఇవ్వడం జరిగింది

"అటు సంపన్న పారిశ్రామిక దేశాలు, ఇటు ఆయిల్ ఉత్పత్తి దేశాల మధ్య మేము నలిగిపోతున్నాము"అని వారన్నారు.

మహాసభ తొలిరోజు బ్రిటిష్ విదేశాంగ మంత్రి ప్రసంగంలో వ్యక్తంచేసిన కొన్ని అభిప్రాయాలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు తమ అభ్యంతరం తెలిపారు. అది ఉమ్మడి మార్కెట్ దేశాల అభిప్రాయం కాదని ఫ్రాన్స్ విదేశాంగమంత్రి అన్నారు.



పెనుగొండలో మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ప్రారంభోత్సవం చేసిన "శ్రీ జ్వాలా లక్ష్మయ్యనాయుడు పంచాయతీ బస్సు స్టాండు"

మొజాంబిక్‌లో సైనిక తిరుగుబాటుకు విఫలయత్నం

జోహన్స్‌బర్గ్, డిసెంబర్ 18— మొజాంబిక్ రాజధాని మాపుటోలో మార్క్యూస్‌లో తిరుగుబాటు ప్రయత్నించిన సైనికులు, పోలీసులు కలసి చేసిన తిరుగుబాటును తీవ్ర పోరాటం అనంతరం నేడు ప్రభుత్వం అణచివేసినట్లు తెలుస్తున్నది.

ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి ప్రెసిడెంట్ సమోరా మాచెల్ ప్రభుత్వాన్ని కూల్చడానికి 400 మంది తిరుగుబాటుదారులు గత రాత్రి తిరుగుబాటుచేసినట్లు తెలుస్తున్నది

ఆ పోరాటంలో ఉభయ పక్షాలకు తీవ్ర నష్టాలు సంభవించినట్లు ఆ సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఆత్యయిక పరిస్థితిలో ప్రభుత్వ చర్యలను సవాలుచేసే వీలులేదు

సుప్రీమ్ కోర్టులో త్రిసభ్య వాదన సమాప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 18— రాష్ట్రపతి ఉత్తర్వు అమలులో ఉన్న కాలంలో చట్టం రీత్యా గైకొన్నట్లుగా ఉదేశించిన పరిపాలనా యంత్రాంగపు చర్యను వ్యాయవ్యవహారంలో సవాలు చేయడానికి వీలు లేదని అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ దే నేడు సుప్రీంకోర్టులో తమ వాదన కొనసాగిస్తూ పేర్కొన్నారు.

అట్టి సమస్యపై కోర్టుకు పోవడంపై నిషేధంగా రాజ్యాంగంలోని 359 వ సూత్రం పనిచేస్తుందని అయన వివరించారు.

బందుగుడు న్యాయమూర్తులతో కూడిన బెంచి సమక్షంలో తమ వాదనను శ్రీ దే నేడు ముగించారు.

వ్యక్తి ప్రయోజనాల కన్నా దేశ ప్రయోజనాలు అధిక్యత వహిస్తాయని మధ్యప్రదేశ్ డిప్యూటీ అడ్వకేట్ జనరల్ శ్రీ రామ్ ఎంజేవాని తమ వాదనలో పేర్కొన్నారు. హెబియస్ కార్పస్ హక్కును సస్పెండ్ చేసే అధికారం ఆత్యయిక పరిస్థితిలో రాష్ట్రపతికి ఉండాలని రాజ్యాంగ పరిషత్తే నిర్ణయించినదని ఆయన అన్నారు.

నేడు కోర్టు ముగిసే సమయానికి ఉత్తరప్రదేశ్ అడ్వకేట్ జనరల్ తమ వాదన ప్రారంభించారు.

ప్రాథమికమైన, తదితర వ్యాయ సంబంధమైన పౌరుని హక్కులను తొలగించడానికి శాసనసభకు అధికారం ఉంటే, అలాగే, తన హక్కుల అమలుకు కోర్టులను కోరడానికి రాజ్యాంగంలోని 32,226సూత్రాలద్వారా పౌరునికిగల హక్కునుకూడా శాసనసభ తొలగించవచ్చునని మహారాష్ట్ర అడ్వకేట్ జనరల్ లిఖితపూర్వకంగా సమర్పించిన తమ వాదనలో వివరించారు.

రిజర్వు సీట్ల భర్తీకి రెండు సంవత్సరాల గడువు

హైదరాబాద్, డిసెంబరు 18— షెడ్యూల్డు జాతులకు, షెడ్యూల్డు తెగలకు ఉద్దేశించి రిజర్వు చేసినవాటిలో ఖాళీగా వున్న స్థానాలను లోగడ నిర్ణయించినట్లుగా ఒక సంవత్సరంకాక, రెండు సంవత్సరాల కాలంవరకు వారికోసం అట్టిపెట్టాలని ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం నేడు జారీచేసిన ఒక పత్రికా ప్రకటనద్వారా తెలుస్తున్నది.

ఆర్.టి.సి. బస్సు ప్రమాదంలో ముగ్గురి మృతి

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18— ఆర్.టి.సి. బస్సు డ్రైవర్లు బస్సు అదుపు తప్పిన పరిణామం, దాని క్రింద పడి ముగ్గురు మరణించిన దుర్ఘటన గత సాయంత్రం ఇక్కడ చదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద జరిగింది.

మరణించిన వారిలో ఒక పసిపాప, ఒక మహిళ కూడా వున్నారు.

ఆర్. టి. సి. బస్సు ముందుగా ఒక సైకిల్‌పై వస్తున్న వ్యక్తి పైగా వెళ్ళింది. తరువాత పసిపాపను ఎత్తుకు వస్తున్న ఒక యువతి ప్రాణాలను తీసింది. మరణించిన స్త్రీ వయస్సు 25 సంవత్సరాలు. సైకిల్‌పై వస్తున్న వ్యక్తికి 48 సంవత్సరాలు అని తెలుస్తున్నది.

ఈ సందర్భంగా ఒక రిక్షా డ్రయివరుకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

డ్రయివరును అరెస్టు చేశారు

నలుగురు దొంగల అరెస్టు

హైదరాబాద్, డిసెంబరు 19— ఎంగట్టి, సైదాబాద్ పోలీస్ సేషన్ పరిధులలోని ప్రాంతాలలో 93 ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడిన అంటున్న పాతనేరస్తులతో సహా నిందితులు నేరస్తులను నగర పోలీసులు అరెస్టుచేసి వారి వద్దనుంచి సుమారు 25 వేల రూపాయల విలువ చేసే అస్తులను స్వాధీన పరచుకున్నారు. వారివద్ద దొరికిన వస్తువులలో బంగారునగలు, వెండినగలు, 5వేల రూపాయల విలువగల వజ్రాల ఉంగరం, ట్రాన్సిస్టరు, రేడియోలు, ఎలక్ట్రికల్ వస్తువులు పెట్టెలు చేతిగడియారాలు సైకిళ్ళు స్టీల్ పాత్రలు, బట్టలమిషన్లు దొంగిలించి వున్నారు

వ్యవసాయాభివృద్ధికై సన్నకారు రైతులకు వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 10 కోట్ల మేరకు ఋణాలు

ఇనుము, ఉక్కు కంట్రోల్ సడలింపు

న్యూఢిల్లి, డిసెంబర్ 18— ఇనుము, ఉక్కు, తుక్కులను వినియోగదారులకు, ప్రత్యేకించి మధ్యతరహా, చిన్నతరహా పారిశ్రామిక సంస్థలకు మరింతధారాళంగా లభించేయడానికై ఇనుము, ఉక్కు కంట్రోల్ ఉత్తర్వులలో కొన్ని విపణన లను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసింది.

వివిధరకాలఇనుము,ఉక్కు, తుక్కుల వినియోగంపై ఇకమీదట ఏ విధ పైన నిర్బంధాలు తొలగనున్నవి. ఉక్కు పరిశ్రమల మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటనలో తెలిపింది.

దేశంలో వివిధ రకాల ఉక్కు ఉత్పత్తి పెరిగిన దృష్ట్యా ఈ చర్యకు గైకొన్నారు.

రెవిన్యూ శాఖలో ప్రత్యేక సిబ్బంది నియామకం

మిగులు భూముల పంపిణీ నిమిత్తం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 19— రాష్ట్రంలో వేటివరకు 35 వేల ఎకరాల మిగులు భూమి కలదని, ఈ భూమిని షెడ్యూల్డు జాతులకు 50 వంతులు, వెనుకబడిన తరగతులకు 25 వంతులు, బలహీనవర్గాలకు 25 వంతులు పంచిపెట్టడం జరుగుతుందని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీనరసారెడ్డి మొన్న ఇక్కడ ప్రకటించారు.

జిల్లాకు 40 మంది వంతున డిప్యూటీ సర్వేయర్లను ప్రత్యేకంగా నియమించినట్లు కూడా ఆయన తెలియజేశారు.

జనవరి ఆఖరుకు రాష్ట్రంలో మిగులు భూముల పంపిణీ పూర్తి అవుతుందని శ్రీ నరసారెడ్డి ప్రకటించారు.

సంధ్యాలలో మహిళాదినోత్సవం

సంధ్యాల, డిసెంబరు 19— కర్నూలు జిల్లా సంధ్యాల రోటరీక్లబ్బువారు ఇటీవల ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా సంవత్సర సభను స్థానిక సబ్‌కలెక్టరు భార్య శ్రీమతి స్వర్ణవదాస్ ప్రారంభించారు.

సభకు రోటరీక్లబ్బు ప్రెసిడెంటు ఎం. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీమతులు ఎం. దాము, దేశ్వరి, మద్దూరి మీనాక్షమ్మ, ఎన్. దుర్గాప్రసూనాంబ ప్రసంగించారు.

శాసనమండలి చైర్మన్ భార్య శ్రీమతి నివర్తి శంకరమ్మ విద్యార్థినులకు దుస్తులను పంచిపెట్టారు. విలేజ్ డెవలప్‌మెంటు లఫీసరు శ్రీమతి కె. జానామణి వందనసమర్పణం చేశారు.

వన, విహార కేంద్రంగా "జవహర్ సరస్సు" ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18— హైదరాబాద్ నగరానికి 32 కిలోమీటర్ల దూరంలో కరీంనగర్‌కు పోయే దారిలో షమీర్ పేటవద్ద వున్న 'జవహర్ సరస్సు' ఆ పరిసర ప్రాంతాలను వన, విహార కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి వున్నది.

సుమారు మూడున్నర కిలోమీటర్ల విస్తీర్ణంలోవున్న చెరువు మరొక అరువందల ఎకరాల భూభాగం రమణీయ సహజ పరిసరాలతో, మనోహరంగా వుంది.

వినోద పర్యటనశాఖ మంత్రి డాక్టర్ పి.హెచ్. దేవానందరావు, పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకటరామారెడ్డి, మత్స్యశాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి, చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు, పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి, హైదరాబాదు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాఘవేంద్రరావు, తదితర అధికార, అనధికార ప్రముఖులు, నగరంలోని ప్రాతికేయులు కొందరు నేడు ఆ ప్రాంతాన్ని సందర్శించి, వినోద కేంద్రంగా అభివృద్ధిచేయుటకు తీసుకోవలసిన చర్యలు, చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించారు.

చెరువుకు దిగువన, వున్న ఒక కుంటలో చేపల పెంపకం కార్యక్రమం చేపట్టాలన్న ఆలోచన కూడా వుంది.

తహరాలికి చుట్టు ప్రక్కల "పిక్‌నిక్ హాల్స్", కాటేజీలు నిర్మించాలని బోటు విహారం ఏర్పరచాలని, "హరిణవనం" గాని, పిల్లల పనస్థలి ఏర్పరచాలని సూచనలు కూడా వచ్చాయి.

దీని అభివృద్ధికి కావలసిన నిధుల అంచనాలు రూపొందించడవలసిందిగా అధికారులకు ఆదేశించడం జరిగింది.

సం. తహరాలికి 1964 లో "జవహర్ తహరాలు" అని నామకరణం చేశారు.

మూడువేల ఎకరాల భూమి పాగుపడి వీడు అందిస్తున్న సం. తహరాలాన్ని సుమారు 16 వ శతాబ్దంలో అబుల్‌ఫాజ్ అను దాగీ ద్దారు నిర్మించినట్లు తెలుస్తున్నది.

గాంధిసాగర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18— రాసున్నరెండు, మూడేళ్ళలో రాష్ట్రంలో అసంపూర్తిగావున్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు

నల్లగొండ జిల్లాలోని 80 కిలోమీటర్ల దూరంలోని పోరిబారిగ్రామంలో వారుపై గాంధిసాగర్ ప్రాజెక్టును అయన ప్రారంభోత్సవంచేస్తూ ప్రాజెక్టును త్వరితగతిని చేసినందుకు ఇంజనీర్లను అభినందించారు.

రైతులకు నీటివసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు, ఆర్థిక సహాయం, ఇతరగింపారు.

పదుపాయాలు కూడా సమకూర్చగలమని అయిన హామీ ఇచ్చారు

గాంధిసాగర్ ప్రాజెక్టు 1650 ఎకరాలకు నీటివసతి సౌకర్యం కల్పిస్తుంది. ఈ పథకానికి 25 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి మంజూరు చేశారు.

సభకు పర్చేలు శాఖ మంత్రి శ్రీ పి. పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ప్రాజెక్టువల్ల నల్లగొండ, పరిసర ప్రాంతాలలో లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు

ఎత్తిపోతల శాఖ మంత్రి శ్రీ దన్ జైలు పెర్కర్ రావు పి.సి.సి అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు, ఎం. పి శ్రీ కె. రామకృష్ణారెడ్డి మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

గ్రామ చెరువుల లీజు చట్టం సవరణకు ప్రభుత్వం యోచన

—మంత్రి శ్రీ మునుస్వామి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18—గ్రామ పంచాయతీలలో వున్న చెరువులు, కుంటలను ప్రభుత్వ మత్స్యశాఖ ద్వారా మత్స్య సహకార సంఘాలకు లీజుపైన అప్పగించేందుకు వీలుగా చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని మత్స్య శాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి తెలియచేశారు.

నిన్న సాయంత్రం పాత నగరంలోని పబ్లిక్ గార్డెన్స్‌లో మంత్రి శ్రీ మునుస్వామి కెనరా బ్యాంకువారు ఇచ్చిన 10 వేల రూపాయల ఋణాలను ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘంవారికి పంపిణీచేస్తూ ఈ విషయం చెప్పారు.

పాతనగర గంగాపుత్ర సంఘం ఆవరణలో జరిగిన ఈ పథకం రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. జయరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ మునుస్వామి సుదీర్ఘ ప్రసంగంచేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా గల మత్స్య పారిశ్రామికుల దాగోగులకై ప్రభుత్వం పథకం చర్యలు తీసుకోగలదని హామీ ఇచ్చారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రూపొందించిన 20 సూత్రాల అర్థిక కార్యక్రమాన్ని అయిన వివరించి చెప్పారు.

గంగా పుత్రులంతా కేవలం తమ వృత్తిపైనే ఆధారపడకుండా, ప్రభుత్వం కల్పించిన విద్యా సౌకర్యాలను కూడా వాడుకోవాలని అయిన సూచించారు.

ప్రస్తుతం కెనరా బ్యాంకువారు ఇచ్చిన ఋణాలను సంఘం సభ్యులందరికీ అందేటట్టు చూడవలసిన బాధ్యత అధ్యక్షుడి కార్యదర్శులపైన వున్నదన్నారు.

తొలుత కేవేరాబ్యాంకు, మలాన్‌బజార్ శాఖ మేనేజర్ శ్రీ రామచిదానందశర్మ గంగాపుత్రులకు వంపిణీకై పదివేల రూపాయల చెక్కును మంత్రి శ్రీ మునుస్వామికి అందచేశారు. గంగాపుత్రులు తమ అప్పుల పేరుకు ఋణాలను తీర్చి తరిగి అధిక ఋణాలు పొందగలరనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

గంగాపుత్ర సంఘం కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు. పది అంశాల కార్యక్రమం ద్వారా గంగాపుత్రుల బాగుకై కార్యక్రమాన్ని చేపట్టాలని అయిన విజ్ఞాపన పత్రంలో సూచించారు.

తర్వాత శ్రీ ఎ. ఎల్. మల్లయ్య, శ్రీ జి. నరసింహ, శ్రీ కె. లక్ష్మణ్ కూడా ప్రసంగించారు.

తొలుత గంగాపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ కుమార స్వామి స్వాగతం పలికారు.

ఎరువుల సప్లయి

ఎరువుల సహాయం పరిశీలిస్తే ఈ పదిసంవత్సరాలలో గత సంవత్సరం 1974-75 లో అత్యధికంగా 21 23,188 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను సరఫరా చేయడం జరిగిందని అయిన చెప్పారు.

ఎరువుల సంపిణీ సంవత్సరాల వారీగా ఇలా వుంది:

1964-65 లో	6 24 262	టన్నులు.
1965-66 లో	4,16,489	టన్నులు.
1966-67 లో	7,26,000	టన్నులు.
1967-68 లో	10,84,716	టన్నులు.
1968-69 లో	15 22,549	టన్నులు.
1969-70 లో	15,22,624	టన్నులు.
1970-71 లో	14 69,400	టన్నులు.
1971-72 లో	14,77,003	టన్నులు.
1972-73 లో	13 70,438	టన్నులు.
1973-74 లో	12,64,841	టన్నులు

సరఫరా చేశారు.

ఈ ఏడాది రాబీ పంటకు పుష్కలంగా ఎరువులు ఇస్తున్నామని అయిన అన్నారు.

కేరళ కాంగ్రెసు, ఫ్రంట్‌ల మధ్య అంగీకారం

త్రివేండ్రం, డిసెంబరు 18— మంత్రివర్గంలో చేరే విషయంపై కేరళలోని అధికార యునైటెడ్ ఫ్రంట్ నాయకులకు, కేరళ కాంగ్రెసు నాయకులకు మధ్య నేడు అంగీకారం కుదిరింది.

దీనితో కేరళ మంత్రివర్గం విస్తరణకు వీలు కలిగింది.

కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. ఎం. జార్జితో, ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్‌తోసహా ఫ్రంట్ నాయకులు ముఖ్యమంత్రి నివాస భవనంవద్ద ఒక గంట సేపు చర్చలు జరిపిన అనంతరం ఈ విషయాన్ని ముఖ్యమంత్రి విలేకరులకు తెలియజేశారు. కొత్త సంవత్సరంలోపలే కేరళ కాంగ్రెసు మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారని అయిన చెప్పారు. అయితే, అంగీకారం వివరాలు తెలియచేయడానికి అయిన నిరాకరించారు.

తమ పార్టీ నాయకులు వచ్చే కొద్ది రోజులలో ఢిల్లీ వెళ్ళి ప్రధాన మంత్రితో చర్చిస్తారని శ్రీ కె. ఎం. జార్జి విలేకరులకు తెలియజేశారు.

కేరళ కాంగ్రెసుకు ఇచ్చే శాఖల గురించి నేటి చర్చలలో అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది.

కేరళ కాంగ్రెసుకు రెండు మంత్రి పదవులు, స్పీకర్ పదవి ఇస్తారని తెలుస్తున్నది.

భద్రాచలంలో మిని సూపర్ బజార్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, డిసెంబరు 19— భద్రాచలం క్షేత్రానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం పూజాద్రవ్యాలు, ఇతర వస్తువులను యాత్రికులకు సరసమైన ధరలకు సరఫరా చేసే నిమిత్తం గిరిజన కార్పొరేషన్ భద్రాచలంలో 'మినీ సూపర్ బజార్' ప్రారంభించినట్టు సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జి. సత్యనారాయణరావు తెలియజేశారు.

"మినీ సూపర్ బజార్ 50 వేల పెట్టుబడితో త్వరలో నెలకొల్పుతుంది. అందుకు తగిన ఏర్పాట్లుచురుకుగా సాగుతున్నాయని శ్రీ సత్యనారాయణరావు తెలిపారు.

ఈజిప్టునుంచి ఇండియాకు 5 లక్షలటన్నుల క్రూడ్ ఆయిల్

—ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18— రూపాయలలో చెల్లించే ఏర్పాటుపై సుమారుగా 5 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను భారత దేశానికి సరఫరా చేయడానికి ఈజిప్టు అంగీకరించింది.

ఈ విషయంపై నేడిక్కడ వాణిజ్య ఒప్పందం కుదిరింది.

ఈజిప్టు నుంచి తగినంత పెద్ద పరిమాణంలో క్రూడ్‌ను ఇండియా దిగుమతి చేసుకోవాటాని కిదే ప్రథమం కాగలదు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యం గత సంవత్సరం 75 కోట్ల రూపాయలు కాగా ఈ సంవత్సరం అది 120 కోట్ల రూపాయలకు పెరుగుతుంది.

సూతన ఒప్పందం ప్రధానాంశాలతో కూడిన లేఖను ఈజిప్టు విదేశాంగ మంత్రిత్వ శాఖ సహాయ కార్యదర్శి సుక్రి-అల్-నహాల్, భారత విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ పి. సి. అలెగ్జాండర్ పరస్పరం అందజేసుకొన్నారు.

ఈ వాణిజ్య ఒప్పందం ప్రకారం ఇండియా 40 కోట్ల రూపాయల విలువగల క్రూడ్ ఆయిల్ దిగుమతి చేస్తుంది. ప్రస్తుతపు ధరల ప్రకారం సుమారు ఐదు లక్షల టన్నుల క్రూడ్ లభిస్తుంది.

దీనికి ఇండియా ఇనుము, ఉక్కు, టొబ్గ, వివిధ రకాల ఇంజనీరింగ్ సామగ్రులు ఈజిప్టుకు సరఫరా చేస్తుంది.

నిజామాబాద్ ఉపాధ్యాయుల నిరసన

నిజామాబాద్, డిసెంబరు 19— తెలంగాణా ప్రభుత్వ విద్యాసంస్థల అధ్యాపకుల సంఘం జిల్లాకు నిజామాబాద్ శాఖ సర్వసభ్య సమావేశం మొన్న జరిగింది. కళాశాలల అధ్యాపకులకు ప్రభుత్వం రాష్ట్ర వేతనాల స్కేళ్ళను ప్రకటించినందుకు తీవ్ర నిరసన తెలియజేస్తూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది. కళాశాలల అధ్యాపకుల మధ్య కాడర్ వ్యత్యాసాలను కొనసాగిస్తున్నందుకు నిరసనను తెలియజేస్తూ మరొక తీర్మానాన్ని సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

చైనాచే మూడవ ఉపగ్రహం ప్రయోగం

హాంకాంగ్, డిసెంబరు 18— చైనా దూసుకుపోతూ ప్రదక్షిణం చేసే మూడవ ఉపగ్రహాన్ని ప్రయోగించినట్టు పీకింగ్ రేడియో తెలియజేసింది.

ముఖ్యమైన కొన్ని ముడిపదార్థాల ధరలపై కంట్రోలు విధింపుకు కేంద్రం యోచన

న్యూఢిల్లీ, డిసెంబరు 18— పరిశ్రమల ఉత్పత్తిచేసే వస్తువుల ధరలను తక్కువ స్థాయిలో వుంచేందుకై మౌలికమైన కొన్ని ముడిపదార్థాల ధరలపై కంట్రోలు విధించాలని కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లయిస్ శాఖ యోచిస్తున్నది.

ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యల పరిష్కారానికై దీనితో పాటు మరికొన్ని చర్యలుకూడా పరిశీలనలో ఉన్నాయి.

వినియోగదారుల ఇక్కట్లను పెంపొందించడంలో భారత ప్రమాణాల నిర్ణయ సంస్థకు మరింత సముఖత కల్పించే విషయం కూడా పరిశీలనలో వున్నది. వినియోగదారులకు వారికిగల హక్కులను, పదుపాయాలను వివరించే దానికి ప్రచారోద్యమం చేపట్టడం జరుగనున్నది

శాసన మండలికి ఉపాధ్యాయ ప్రతినిధుల ఎన్నిక

శ్రీ మార్పు బాలకృష్ణమ్మ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19— వచ్చే జూన్‌లో రాయలసీమ, తూర్పు, పశ్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గాలలో జరగనున్న ఎన్నికలలో ప్రస్తుత శాసనమండలి సభ్యుడు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య తూర్పు నియోజకవర్గం నుంచి, ఎ. పి. టి. ఎస్. అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ ఆర్. వెంకట్రాయుడు పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేయగలరని ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ మార్పు బ

తెల్ల మచ్చలు

మా మందులు వాడిన మూడు రోజులవాడికే తెల్లమచ్చలు రంగు మారి మామూలు స్థితికి వచ్చును. ఒక సీసా మందు ఉచితముగా పంపబడును. పూర్తిగా నయము అయ్యేదాకు అప్పుడు మందు పంపండి. మీ విదుపాటు ఇంగ్లీషులో వ్రాయండి.

KANCHAN AUSDHALYA (A)
P. O. KATRISARAI (Gaya)

వాయిదాలపై

(పిడ్)-4 బాండ్ ఆల్ వేవ్స్ ట్రాన్సిస్టర్ నెలకు రు 10/-లు వాయిదాలపై మొదటిసారిగా ఇవ్వబడుతుంది. ధర : రు.210/- గ్యారంటీతో ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. రేడియో ఆర్డరు చేయండి.

Voice Electronics (A-J)
8834, Soultani dhanda.
New Delhi-55 Phone: 516098

దివ్యజ్ఞాన సమాజం శత వార్షికోత్సవం సందర్భంగా డిసెంబరు 20వ తేదీన విడుదలకానున్న 25 పైసల తపాలాబిళ్ళ

ఇండియన్ ఎయిర్‌లైన్స్

మీ సేవ చేసే నిమిత్తం 1975 డిసెంబరు 15వ తేదీ నుంచి మా హైదరాబాదు బుకింగ్ ఆఫీసును విశాలమైన కొత్త భవనానికి మారుస్తున్నాము.

మా కొత్త చిరునామా:

నిజాం క్లబ్ ప్రెమిసెస్,
నం. 6, సైఫాబాద్
('రవీంద్రభారతి'కి ఎదుట)
హైదరాబాదు-500 004

మా టెలిఫోన నెంబరు 36902 (8 లైన్లు)లో మార్పులేదు.

IACM 4 75

ఎకరాకు 5255 కిలోల వేరుసెనగ

న్యూఢిల్లీ, డిసెంబరు 19— కొత్తగా ప్రవేశపెట్టబడిన ఇఆర్ఆర్ రకం వేరుసెనగ విస్తీర్ణం వల్ల నింట దిగుబడి. ఎగుమతులు కూడా గుణనీయంగా పెరుగుతాయని కేంద్ర వ్యవసాయశాఖ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ విత్తనం పేరు "మహిలా మిక్" దీనిని గుజరాత్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఫయోగాత్మకంగా నాగ్పూర్ జిల్లాలో ఉపయోగించింది.

హెక్టారుకు 5255 కిలోల వేరుసెనగ ఈ కొత్త విత్తనంవల్ల పొందుతుంది. దేశంలో విత్తనంలో సాధారణంగా 3062 కిలోల దిగుబాటు వుంటుంది.

పాల్వంచలో స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీకి రేపే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19— ఏడు కోట్ల రూపాయల వ్యయంతో అమ్మంతిలా పాల్వంచలో నిర్మించనున్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శ్రీ జెంగళ రావు ఈనెల 21వ తేదీన శంకుస్థాపన చేస్తారు.

ఈ కర్మాగారానికి సహాయం చేసేందుకు సమితి అభివృద్ధి సంస్థ అంగీకరించింది. కీలకమైన ఎరికరాలను సప్లయి చేయడం, నిపుణులను పంపడం, భారతీయ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను విదేశాలలో శిక్షణగా పనిచేయాలంటే ఉన్నత రూపంలో ఈ సంస్థ సహాయంచేస్తుంది.

మూడుకోట్ల రూపాయలు విలువచేసే ఎరికరాలు ఈ ఫ్యాక్టరీకోసం దిగుమతి చేసుకొనవలసి వుంటుందని రాష్ట్ర ఎరి క్రమాభివృద్ధిసంస్థ చైర్మెన్ డైరెక్టర్ శ్రీ ఎస్. వెంకటరత్నం తెలియజేశారు.

ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమితి సంస్థ ఈ కర్మాగారానికి మూడు కోట్ల రూపాయల గ్రాంటు ఇస్తుందని అన్నారు.

స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీకి సహాయం చేసేందుకు కేంద్రం కూడా అంగీకరించింది. అయితే, ఎంత మొత్తానికి సహాయము చేసేది తెలియదని, సహాయం గణనీయంగానే వుంటుందని శ్రీ వెంకటరత్నం పేర్కొన్నారు.

ఈ కర్మాగారాన్ని నెలకొల్పడానికి రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ కేంద్రం నుంచి అనుమతి పొందింది. అందుకోసమై ప్రత్యేకంగా స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ అనే కంపెనీని నెలకొల్పినట్లు కూడా సంస్థ మేనేజింగ్ డైరెక్టరు తెలియజేశారు.

సమితి అభివృద్ధి సంస్థ తరపున నే నిపుణులు కూడా వచ్చినట్లు అయిన పేర్కొన్నారు.

కర్మాగారంలోని ముఖ్యమైన లక్షణాలను వివరిస్తూ సంస్థ సాంకేతిక నిపుణులను మాత్రమే ఉపయోగించుకొంటుందని, ప్రయత్నం చేయడం, ఆ ప్రయత్నంలో లోపాలను సరిదిద్దుకొని తిరిగి ప్రయత్నించడం అలా గణనీయమైన ఎరికరాలను సాధించడానికి సంస్థ ఉద్యుక్తమై వుందని అన్నారు.

తక్కువఖర్చుతో ఇనుప ఖనిజాన్ని బొగ్గును స్పాంజ్ ఐరన్ ఉత్పత్తికై ఉపయోగించడం ఈ సంస్థ లక్ష్యమని. గణనీయంగా కర్మాగారం అభివృద్ధి చెందితే మధ్యతరహా ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి మార్గం సుగమం అవుతుందని శ్రీ వెంకటరత్నం పేర్కొన్నారు.

పాల్వంచలో నెలకొల్పడానికి సంకల్పించిన ఈ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ ఐయ్యారం, ఇనుపఖనిజాన్ని, కొత్తగూడెం బొగ్గును ఉపయోగించగలదని, సమీపంలో నెలకొల్పనలచిన ఉక్కు దివ్యల ఫ్యాక్టరీకి ఈ స్పాంజ్ ఐరన్‌ను ఉపయోగించడం జరుగుతుందని సంస్థ చైర్మెన్ డైరెక్టరు అన్నారు.

సంవత్సరానికి 30 వేల టన్నుల స్పాంజ్ ఐరన్ ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తుందని, క్రమంగా ఉత్పత్తి శక్తి లక్ష టన్నులకు, అటు తరువాత రెండు లక్షల తరువరి పది లక్షల టన్నులకు పెరుగుతుందని ఆయన ప్రకటించారు.

1978 ప్రారంభంనుంచి ఈ కర్మాగారం ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

ఈ కర్మాగారం విజయవంతమైతే ఉక్కు ఉత్పత్తిలో పెద్ద విప్లవం రావడం తథ్యమని, ఉక్కువరకిం ఇనుము, వంటచెరకుగా ఉపయోగించే బొగ్గును స్పాంజ్ ఐరన్‌కు ఉపయోగించ వచ్చునని ఈ స్పాంజ్ ఐరన్‌ను ఉక్కు ఉత్పత్తికి, వినియోగించవచ్చునని ఈ పద్ధతి ప్రాంతీయ స్థాయిలో కూడా ఉక్కు ఫ్యాక్టరీలు నెలకొల్పవచ్చునని కూడా శ్రీ వెంకటరత్నం పేర్కొన్నారు.

గ్యాస్ సహాయం లేకుండా ఆధునిక పద్ధతులలో స్పాంజ్ ఐరన్‌ను బ్రెజిల్, దక్షిణాఫ్రికా, కెనెడా మరికొన్ని దేశాలు ఉత్పత్తి చేయగల్గుతున్నవని ఆయన అన్నారు.

ఈ కర్మాగారం ప్రత్యేకంగా గానీ పరోక్షంగానూ 1500 మందికి ఉపాధి కల్పిస్తుందని ఆయన వివరించారు.

ప్రస్తుతం స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ నెలకొల్పదలచిన ప్రాంతంలో పిగ్ ఐరన్ కర్మాగారాన్ని నెలకొల్పవలసిన కొన్ని సంవత్సరాల క్రితం పరిశీలించడం జరిగింది. తరువాత కి కచ్చితమైన ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు పిగ్ ఐరన్ కర్మాగారాన్ని నెలకొల్పకంటె స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ మంచిదని సమితి నిపుణులు సూచించడంవల్ల పాను మార్పడం జరిగింది.

ఆర్థిక సమస్యల పరిశీలనకు నాలుగు కమిషన్లు: పారిస్ సభచే ఏర్పాటు

పారిస్, డిసెంబరు 19— ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నాలు కమిషన్లు పంచ తీర్పులు ప్రారంభించాలని ఇక్కడి అంతర్జాతీయ మహాసదస్సు అంగీకారం తెలిపినట్టు అధికార వర్గాలు ప్రకటించాయి.

ప్రపంచ దేశాలమధ్య ఆర్థిక సహకారానికి సంబంధించిన అంశాలపై ఇక్కడి ప్రపంచమహాసదస్సుకు గత్యన్నదీ ఈ సలికు పారిశ్రామికంగా అభివృద్ధి నాందించిన దేశాలు, పెట్రోలు ఉత్పత్తి చేసే రాజ్యాలు, వర్తమాన దేశాలు మొత్తం 27 హాజరైనాయి.

ఇందులో, ముడిసరుకులు, అభివృద్ధి పీటమ్ముంటికి సంబంధించిన ఆర్థిక విషయాల పరిశీలనకు కమిషను నియమించే సమస్యపై పలిలో పెద్దఎత్తున వాదోపవాదాలు జరిగినాయి.

రోజంతా తర్జనభర్జన జరిగిన అనంతరం ఈ నిర్ణయం జరిగింది.

ఆర్జెంటీనా విమానదళంలో ఒకవర్గం తిరుగుబాటు

బ్యూనోస్‌ఐర్స్ (అర్జెంటీనా), డిసెంబరు 19—ప్రెసిడెంట్ మారియా ఎస్టెలా పెరాన్ వాయకత్వాన గల ప్రభుత్వాన్ని దించివేయాలనికోరుతూ అర్జెంటీనా వైమానిక దళం అధికారులు తిన్న తిరుగుబాటు జరిపారు.

ఆ అధికారులు, వైమానికదళాధిపతి బ్రిగేడియర్ జనరల్ హెక్టర్ పొలారియోను బందీగా పట్టుకున్నారు. అయితే ఎనిమిది గంటల తరువాత ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండ్ సెంటరుకు హెలికాప్టరులో వచ్చారు.

అంతకుముందు అధికారులు ప్రకటన చేస్తూ ప్రస్తుతప్రభుత్వం దిగిపోయేవరకు వైమానికదళం అప్రమత్తంగా వుంటుందని పేర్కొన్నారు.

అయితే, తిరుగుబాటుదారులు తర్వాత తమ కోర్కెలు కొన్నింటిని ఉపసంహరించుకున్నట్టు ధ్రువపరచని వార్తలు తెలుపుతున్నాయి. వైమానికదళం ఉన్నత వర్గాలలో మార్పులకు జనరల్ పొలారియో అంగీకరించిన తర్వాతనే ఆయనను తిరుగుబాటుదారులు విడుదల చేసినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

ఉనుకు మధ్యలో నివ్వ వలసిందిగా ఎయిర్ ఫోర్స్ అధికారులు నైతిక, వౌకదళాల అధికారులను కోరారు సాయుధ దళాల అధిపతి జనరల్ జార్జి విడెలా నూతన అధ్యక్షుడుగా వుండాలని వారు ప్రతిపాదించారు.

నూతన వైమానిక దళాధిపతి

వైమానికదళంలోని మితవాద అధికారులు చేసిన తిరుగుబాటు పూర్తిస్థాయి సైనిక కుట్రగా మారకుండాచేసే ప్రయత్నంలో భాగంగా ప్రెసిడెంట్ ఎస్టెలా పెరాన్ నిన్న రాత్రి నూతన వైమానిక దళాధిపతిగా బ్రిగేడియర్ ఆర్లాండ్ రామన్ అగాస్టిని నియమించారు.

ఆర్థిక సమస్యల పరిశీలనకు నాలుగు కమిషన్లు: పారిస్ సభచే ఏర్పాటు

24 మంది సభ్యులతో ఆస్ట్రేలియాలో నూతన మంత్రివర్గం

కాన్‌బెర్రా, డిసెంబరు 19— ఆస్ట్రేలియా ప్రధాని మాల్కంఫ్రేజర్ 24మంది సభ్యులతో కొత్త మంత్రివర్గాన్ని నిన్న ప్రకటించారు.

ఫ్రేజర్ మంత్రివర్గం వలస్థ, మాజీ ప్రధాని ఫ్లాం మంత్రివర్గం వలస్థ కన్నా తక్కువ.

కొత్తమంత్రివర్గంలో నేషనల్ కంట్రీ పార్టీకి ఆరుస్థానాలు కేటాయించారు.

విదేశాంగమంత్రిగా అంధ్రూపీకాక్, రక్షణమంత్రిగా జేమ్స్ కిలెన్ నియమితులయ్యారు.

ఆంధ్ర మెట్రిక్ పరీక్షలు

పాత నిబంధనల ప్రకారం మార్చిలో జరిగవని ప్రకటన

విశాఖపట్టణం, డిసెంబరు 19— ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యక్షుడు పాత నిబంధనల ప్రకారం మెట్రిక్యులేషన్ పరీక్షలు 1976 మార్చిలో జరుగవని, ఇంతకుపూర్వం ఈ పరీక్షలు హోజరై, కొన్ని పాఠ్యాంశాలలో తప్పిపోయిన అభ్యర్థులు. ఆ పద్ధతుల్లో మాత్రమే కొత్త నిబంధనల ప్రకారం పరీక్షలకు హాజరుకావచ్చు. అయితే, అలా హాజరయ్యే అభ్యర్థులు తాము తప్పిపోయిన పరీక్షలు వేసటతోపాటు మరొక ప్రశ్నపత్రానికి కూడా సమాధానాలు వ్రాయవలసి వుంటుంది. అనగా పెన్సు గ్రూపు విద్యార్థులు, నోవల్ సైన్స్ ప్రశ్నపత్రానికి కూడా సమాధానాలు వ్రాయాలి. ఆర్ట్సు గ్రూపు విద్యార్థులు జనరల్ సైన్స్ ప్రశ్నపత్రానికి కూడా సమాధానాలు వ్రాయాలి. ఇలా హోజరు కాదలిచే అభ్యర్థులు మామూలు పరీక్ష రుసుముతో కాకుండా అదనంగా పది రూపాయలు చెల్లించవలసి వుంటుందని ఆ విశ్వవిద్యాలయం పరీక్ష విభాగం కంట్రోలర్ ప్రకటించారు.

తిరుపతి వెళ్ళే యాత్రికులకు విజ్ఞప్తి

తిరుపతి, డిసెంబరు 19— 1976 జనవరి మొదటితేదీన తిరుమలలో వైకుంఠ ద్వారదర్శనం అదిక సంఖ్యలో యాత్రికులు వస్తారు. కాబట్టి ఈనెల 30, జనవరి మొదటితేదీలలో తిరుమలలోగాని, తిరుపతిలో గాని దేవస్థానం కాలూకు కాటేజీలుగాని, అతిథి గృహాలను గాని ముందుగా యాత్రికులు రిజర్వు చేయడం జరగదు అయితే. యాత్రికులు వచ్చిన తర్వాత ఖాళీలుంటే కాటేజీలు, అతిథిగృహాలను వారికి కేటాయిస్తారు.

కాబట్టి పైన పేర్కొనిన తేదీలకు అతిథిగృహాలు కాటేజీలు రిజర్వు చేయవలసిందిగా కోరుతూ ముందుగా మనీయార్డరు ద్వారా డబ్బు పంపించవచ్చని. ఈ విషయంలో దేవస్థానం అధికారులతో సహకరించవలసిందిగాను యాత్రికులను కోరుతూ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి ఒక ప్రకటన చేశారు. మిగతా రోజులలో మామూలుగా వివాహ వసతి ముందుగా రిజర్వు చేయడం జరుగుతుంది.

విజయనగరం సమీపాన 350 వాకల దగ్గం: పసిబిడ మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, డిసెంబరు 19— ఇక్కడికి మూడు కిలోమీటర్ల దూరాన వున్న కొండకరాడ్ గ్రామంలో మొన్న సాయంత్రం వంటపనిచేస్తున్న అగ్నిప్రమాదంలో నాలుగేళ్ళ పసిబిడ్డ, రెండు పెద్దలు మండలకు ఆహుతి అయినారని ఈ ప్రమాదంలో కార్మికులకు హరిజనులకు చెందిన 350 పూరిళ్ళు దగ్ధమైనవని.

అగ్ని నివారణ దళాల అధికారి శ్రీ హెచ్. శ్రీహరిరావు పంపుతున్న జరిగిన ప్రదేశానికి వెళ్ళి మండలను చల్లార్చి పరిస్థితిని అదుపులో కలిగించారు.

కలెక్టరు శ్రీ వి పి జనార్దన్ తదితరులు శ్రీ టి. సూర్యనారాయణతో కలిసి అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాలకి వెళ్ళి అగ్ని బాధితులకు సహాయం అందేటానికి తగు ఏర్పాట్లు చేశారు.

కోస్తా ఏజన్సీ జిల్లాల సర్వేకు 5 లక్షల మంజూరు

హైదరాబాద్, డిసెంబరు 19— శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలలోని ఏజన్సీప్రాంతాల సర్వేకోసం ఈ సంవత్సరం అయిదులక్షలు కేటాయించారు.

మొత్తం 35 లక్షల ఖర్చుతో ఈ జిల్లా వారీగా ఏజన్సీ ప్రాంతాల సర్వే పూర్తి అవుతుంది.

కేరళ కార్మికశాఖ ఉపకార్యదర్శి శ్రీమతి కమలం అమ్మాళ్‌ను కేరళ ప్రభుత్వం విశ్రాంతిగా ఎడివీడుకుమణ చేయించేటట్టు తిరువనంతపురం వార్త.

మిలిటరీ ఇంజనీరు సర్వీసెస్

కార్పొరేషన్ వారికు మిలిటరీ ఇన్ వెస్టిగేషన్ కొరకు టెస్టింగ్‌తోపాటు బోర్డులేస్తు ఏర్పాటుచేయుటకు అర్హత గల కంట్రాక్టరు నుంచి దరఖాస్తులు 30-12-75 తేదీ నాటికి చీఫ్ ఇంజనీర్, దక్షిణాదిలో, 8 ఐ ఆర్ ఎస్ డి ఏరియా, విశాఖపట్టణం-8 వారిచే కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు.2 లక్షలు. ఎర్నెస్టుమనీ రు. 10,000/-. వివరములకు 17-12-75 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp 683 (881)/75

పోస్టుద్వారా హిందీ నేర్చుకోండి

ఈ క్రింది హిందీ కరస్పాండెన్స్ కోర్సులలో ప్రత్యేకించి హిందీ మాతృభాష కాని డివార్టుమెంటల్ ఉద్యోగుల కోసం అదికార రీత్యా ఉపయోగించే హిందీకి ప్రాధాన్యం ఇస్తూ కొత్త సెషన్ 1 జనవరి 1976 నుంచి ప్రారంభిస్తున్నారు.

i) ప్రవేశ్ : (ప్రారంభికులకు 1-సంవత్సరం ప్రాథమిక కోర్సు)
ii) ప్రవీణ : (1-సంవత్సరం కోర్సు. ఇంటర్మీడియట్ మిడిల్ స్కూల్ హిందీకి సమానం)
iii) ప్రాజ్ఞ : (1-సంవత్సరం అధ్యాన్స్డు కోర్సు. మెట్రిక్యులేషన్ హిందీకి సమానము)

మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్సు నిర్వహిస్తున్న కోర్సులకు ఇవి సమానం. సిలబస్, పాఠ్యపుస్తకాలలో తేడా లేదు.

అర్హత : ఈ కోర్సులలో ప్రవేశానికి అర్హులు.

i) హిందీ టైపురాత పరీక్షకు (కింద మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్సు హిందీ టైపురాత కేంద్రాలు లేనిచోటకు బదిలీఅయిన ప్రభుత్వోద్యోగులు.
ii) ఆపరేషనల్ స్టాఫ్
iii) క్లాస్ I×II అభ్యర్థులు
iv) సెంట్రల్ స్కూల్ సంస్థలలోని టీచర్లు;
v) స్టాట్యుటరీ సంస్థలలో ఉద్యోగస్తులు, పబ్లిక్ అండర్‌టేకింగ్‌లో ఉన్నవారు:

అప్లికేషన్లు వారివారి డిపార్టుమెంటల్ ద్వారా పంపుకోవాలి.

ఫీజు : నామమాత్రంగా 20/-రూ॥లు సంవత్సరానికి చెల్లించాలి-ఇండియన్ కాస్టోస్టల్ ఆర్డర్లద్వారా 'సెంట్రల్ హిందీ డైరెక్టరేట్' ఆర్, కె. పురం. న్యూఢిల్లీకి అందేలా పంపాలి.

ఆఖరి తారీఖు: అప్లికేషను పారాలు, ఫీజు స్వీకరించేందుకు ఆఖరి తారీఖు 31 డిసెంబరు 75.

అడ్మిషన్ పారాలు, ప్రాస్పెక్టస్‌లకోసం స్వంత చిరునామాతో (25 పైసల) స్టాంపులు అంటించిన (24 సెం.మి×11 సెం.మీ) కవరును ఆతపరుస్తూ కింది వారికి వ్రాయండి.

కరస్పాండెన్సు కోర్సెస్ డిపార్టుమెంట్,
సెంట్రల్ హిందీ డైరెక్టరేట్
మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ & సోషల్ వెల్ఫేర్,
వెస్టుబ్లాక్ 7. రామకృష్ణాపురం. న్యూఢిల్లీ-110022.

davp 75/300

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి మరియు ప్రసిద్ధిచెందిన సంస్థల నుంచి దిగువ సంతకముదారునిచే కోరబడుచున్నవి.

వ. నెం.	పనియొక్క పేరు	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ (పని యొక్క సుమారు విలువలో 2%)	టెండరు ఫారము ఖరీదు	పనిపూర్తి చేయు కాలము
	దిగువ తెలియపర్చబడినవి నిర్మించుటకు	రు.	రు.	రు.	
1.	రెస్ట్ షెడ్‌తోసహా టెంపరరీ మేనేజర్స్ ఆఫీసు (అండర్ మేనేజరు సిద్ధారి వగైరాయొక్క కంప్లయింగ్)				కంట్రాక్టు ఇచ్చిన నాటి తేదీ నుంచి ఒక సంవత్సర కాలము
2.	స్టోర్సు షెడ్	2,02,000/-	4,040/-	20/-	
3	క్లీనింగ్ షెడ్				
4.	అమ్మంతి జిల్లా (ఆం ప్ర.) పనిగూడు పి ఓ. నెం.2 ఇన్ క్లైన్ కబ్బువద్ద స్టోర్సు మరియు చిన్న వర్క్‌షాపుకు టెంపరరీ ఆఫీసు				

1. టెండర్లు తేదీ 1-1-1976 వరకు అందుకొనబడును.
2 టెండర్లు 3-1-1976 నాడు మధ్యాహ్నం 12-00 గంటలకు కొత్తగూడెం నందు తెరువబడును.
3 టెండరు ఫారములు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (సివిల్), ది ఎస్.సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పి. ఓ. వారి కార్యాలయమునందు పనిచేయు దినములలో పనిచేయు వేళలందు అనగా ఉదయం గం. 7-00ల నుండి సాయంత్రం గం. 2-00ల వరకు ఎ.ఎ.ఓ (సి) వారి వద్ద టెండరు ఫారముల కొరకు ఖరీదుగా చెల్లించిన రశీదు చూపి ది. 31-12-1975 వరకు పొందవచ్చును.
4 ఎర్నెస్టుమనీ ఆఫీసు ఆఫ్ ది ఎ. ఎ. ఓ. (సి) కొత్తగూడెం కాలరీస్ పి. ఓ. వారి కార్యాలయమునందు నగదుగా గాని లేక గవర్నమెంట్ సెక్యూరిటీ (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ వారిచేత ఎండార్సు చేయబడిన) చెల్లించాలి. ఎర్నెస్టుమనీ రశీదు లేక సెక్యూరిటీలు టెండరుకు జతపరచాలి. మరియు ఆ విషయము టెండరులో పేర్కొనవలసి వుంటుంది. అట్లు చేయబడని టెండర్లు తిప్పివేయబడును. ఎర్నెస్టుమనీ క్రింద నిల్వ వున్నదు డిపాజిట్లు మొత్తమును సర్దుబాటు చేయవలెనని అభ్యర్థి పక్షాన పరిశీలింపబడును.
5. కంట్రాక్టు యొక్క సాధారణ నిబంధనలు క్లాజు నెం. 24 పై కంట్రాక్టరులు శ్రద్ధతీసుకోవలెను. సివిల్ వర్క్సుకు వారియొక్క లేబర్‌ను ప్రభుత్వం వారిచే ఆయా సమయములలో అవరణలో పుంచబడిన కనీసవేతన చట్టం ప్రకారము జీతం చెల్లించాలి.
6. కంట్రాక్టు లేబరి (రెగ్యులేషన్ & అబాలిషన్) చట్టం 1970 మరియు కంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ & అబాలిషన్) జనరల్ రూల్సు 1971 క్రింద కొరబడినట్ల కంట్రాక్టరు లైసెన్సు పొందాలి.
7. ఏ కారణము తెలుపక ఏ టెండరునైనా పాక్షికంగా లేక పూర్తిగా అంగీకరించుటకు లేదా అన్ని టెండరులను తిరస్కరించుటకు ఈ క్రింది సంతకముదారు అధికారము రిజర్వు చేసుకొని వున్నారు.
8 టెండరు షెడ్యూలునకు జతపర్చిన్న రిజిస్ట్రేషన్ ఫారమును పంపిచేసి కంట్రాక్టరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నందు తమ పేరు రిజిస్టరు చేయించుకొని దానిని టెండరునకు జతపరచి ఎంపవలెను

కొత్తగూడెం కాలరీస్,
తేదీ 27-11-1975.

ఫర్ జనరల్ మేనేజరు

120/Advt/75-76.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకము

పన్ మైకా వ్యాపారస్థులకు శుభవార్త. 15-12-75 నుండి పరిశోధిత డిజైన్లతో హోర్ చేరిగా అమ్మబడును నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీసువద్ద, విజయవాడ-2

పన్ మైకాతో అమర్చబడిన 40 మంచములు రూ. 6000.లు. పన్ మైకాతో అమర్చబడిన 40 మేజాలు బెంచులు రూ 2000 లకు అమ్మబడును. నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీసువద్ద, విజయవాడ-2.

అద్దెకు కావలెను

విజయవాడలో గవర్నరుపేటలోగాని సూర్యారావుపేటలోగాని అదునాతనముగా నిర్మించిన మేడగాని. దాదాగాని వివాహమునకు కావలెను. అద్దె వివరములతో ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.

బాక్సు నెం. 1026 C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-10

కావలెను

22 ప్రాంచీలు ఆంధ్రప్రదేశ్ అంతటా గల మా జీవనోపాధిసంస్థను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మార్చుకు, తెలుగు భాషలో తెలుపు, నలుపు చిత్ర నిర్మాణమునకై కనీసపు రూ. 5,000/- పెట్టుబడులతో మా భాగస్వాములుగా వారము రోజులలోపుగా కోరబడినది.

పుటుకేవర్ పేపింగ్ & ఎంటర్‌ప్రైజెస్
ర ఆఫీసు. పుటుకేవర్-501301

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులకు టెండరు ఫారములు ఇవ్వబడును. పనులు చేయుటకు అర్హత గల కంట్రాక్టరులు తమ పేరు రిజిస్టరు చేయించుకొని దానిని టెండరునకు జతపరచి ఎంపవలెను

1. టెండర్లు తేదీ 1-1-1976 వరకు అందుకొనబడును.
2 టెండర్లు 3-1-1976 నాడు మధ్యాహ్నం 12-00 గంటలకు కొత్తగూడెం నందు తెరువబడును.
3 టెండరు ఫారములు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (సివిల్), ది ఎస్.సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పి. ఓ. వారి కార్యాలయమునందు పనిచేయు దినములలో పనిచేయు వేళలందు అనగా ఉదయం గం. 7-00ల నుండి సాయంత్రం గం. 2-00ల వరకు ఎ.ఎ.ఓ (సి) వారి వద్ద టెండరు ఫారముల కొరకు ఖరీదుగా చెల్లించిన రశీదు చూపి ది. 31-12-1975 వరకు పొందవచ్చును.
4 ఎర్నెస్టుమనీ ఆఫీసు ఆఫ్ ది ఎ. ఎ. ఓ. (సి) కొత్తగూడెం కాలరీస్ పి. ఓ. వారి కార్యాలయమునందు నగదుగా గాని లేక గవర్నమెంట్ సెక్యూరిటీ (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ వారిచేత ఎండార్సు చేయబడిన) చెల్లించాలి. ఎర్నెస్టుమనీ రశీదు లేక సెక్యూరిటీలు టెండరుకు జతపరచాలి. మరియు ఆ విషయము టెండరులో పేర్కొనవలసి వుంటుంది. అట్లు చేయబడని టెండర్లు తిప్పివేయబడును. ఎర్నెస్టుమనీ క్రింద నిల్వ వున్నదు డిపాజిట్లు మొత్తమును సర్దుబాటు చేయవలెనని అభ్యర్థి పక్షాన పరిశీలింపబడును.
5. కంట్రాక్టు యొక్క సాధారణ నిబంధనలు క్లాజు నెం. 24 పై కంట్రాక్టరులు శ్రద్ధతీసుకోవలెను. సివిల్ వర్క్సుకు వారియొక్క లేబర్‌ను ప్రభుత్వం వారిచే ఆయా సమయములలో అవరణలో పుంచబడిన కనీసవేతన చట్టం ప్రకారము జీతం చెల్లించాలి.
6. కంట్రాక్టు లేబరి (రెగ్యులేషన్ & అబాలిషన్) చట్టం 1970 మరియు కంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్ & అబాలిషన్) జనరల్ రూల్సు 1971 క్రింద కొరబడినట్ల కంట్రాక్టరు లైసెన్సు పొందాలి.
7. ఏ కారణము తెలుపక ఏ టెండరునైనా పాక్షికంగా లేక పూర్తిగా అంగీకరించుటకు లేదా అన్ని టెండరులను తిరస్కరించుటకు ఈ క్రింది సంతకముదారు అధికారము రిజర్వు చేసుకొని వున్నారు.
8 టెండరు షెడ్యూలునకు జతపర్చిన్న రిజిస్ట్రేషన్ ఫారమును పంపిచేసి కంట్రాక్టరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నందు తమ పేరు రిజిస్టరు చేయించుకొని దానిని టెండరునకు జతపరచి ఎంపవలెను

కొత్తగూడెం కాలరీస్,
తేదీ 27-11-1975.

ఫర్ జనరల్ మేనేజరు

120/Advt/75-76.

నావెల్ ప్రాజెక్టు

విశాఖపట్టణం

విశాఖపట్టణం నావెల్ ప్రాజెక్టులో దిగువ తెలియపర్చబడిన పనులకొరకు టెండరు దాక్యుమెంట్లు తారీఖీయులకు నిడివిడిగా 22-12-75 వరకు కోరబడుచున్నవి.

1. విశాఖపట్టణం నావెల్ డాక్యార్డ్ ఏరియాలో బిల్డింగ్ 18ను వాన్ స్టాండర్డు ఎక్స్‌టెండు తిలాపాలేవి సప్లయి చేయుట. ఎస్టిమేటు విలువ రు. 4 లక్షలు.
2. విశాఖపట్టణం నావెల్ డాక్యార్డ్ ఏరియాలో పీ వాటర్ పంపింగ్ స్టేషన్‌లో సెంట్రిఫ్యూగల్ పంపులు. పిల్లర్లు (స్టీ వాటర్) మరియు అల్టర్ ఎక్స్‌టెండ్. పిల్లింగ్స్. పిక్చర్స్ సప్లయిచేసి ఇన్‌స్టలేషన్ చేయుట. ఎస్టిమేటు విలువ రు. 8 20 లక్షలు.
3. విశాఖపట్టణం నావెల్ డాక్యార్డ్ ఏరియాలో ఎల్ఎర్నల్ పెట్రోలియల్ సర్వీసులు షేజ 1-A లో రీ-పర్చ్యులేషన్ అండ్ సి వాటర్ పిప్‌లైను ఏర్పాటు. ఎస్టిమేటు విలువ రు 77.35 లక్షలు.

వివరములకు 10-12-75 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp-681(69)/75

డిపార్టుమెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ

టెండరు నోటీసు నెం. పి.ఇ.బి/259/75. దిగువ తెలియపర్చబడిన పనులకుగాను సీలువేసిన టెండర్లు 9.1.76 తేదీ మ॥ గం. 3-00ల వరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఇంజనీరు (సివిల్) డిపార్టుమెంట్ ఆఫ్ అటమిక్ ఎనర్జీ (వాణిజ్యం) కన్‌స్ట్రక్షన్ ఆఫీసు. కల్పక్కం-603102. చెంగల్పట్టు జిల్లా తమిళనాడు వారిచే కోరబడి తిరిగి అదే రోజు సా॥ గం. 4.00 లకు టెండర్లు తెరవబడును.

1. కల్పక్కం వద్ద ఎఫ్ బి.టి.ఆర్. కాంప్లెక్సు-తో-సర్వీసు మరియు అర్బయిన్ బిల్డింగ్స్‌లోని పిపింగ్‌వర్కు ఏర్పాటు. ఎస్టిమేటు విలువ రు. 1.67,000/-ఎర్నెస్టుమనీ రు 4175/- పూర్తిచేయుటకు అనుమతింపబడిన కాలము: 6 మ

ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల మహాసభ

హైదరాబాద్‌లో నేడే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19— ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల మహాసభ ఈలపాట రంగారావు నగరంలో రేపు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణంరాజు ఈ విషయం చెప్పారు. నాటక రంగానికి చెందిన పలువురు పాల్గొనే ఈ సభలకు స్థానికంగా అయిదు వందలమంది ప్రతినిధులు, ఆంధ్ర జిల్లాల నుంచి రెండు వందలమంది ప్రతినిధులు రాగలరని ఆయన తెలియజేశారు.

ప్రారంభోత్సవ సభకు రాష్ట్ర సంగీత నాటక అకాడెమీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ నటులు శ్రీమతి జమున, శ్రీమతి పూర్ణిమ శ్రీ సి. నాగభూషణం, శ్రీ పీసపాటి నరసింహమూర్తి ప్రభృతులు ప్రసంగిస్తారు.

అదే రోజు ఉదయం 11-30 గంటలకు మరణించిన నాటక పితామహ శ్రీ వి. గౌరీందిరావు వర్ధంతి సభ శ్రీ పసల సూర్యతేజేంద్రరావు అధ్యక్షతన జరుగుతుంది.

ఈ సందర్భంగా ఆంధ్ర నాటక అకాడెమి చేసిన సేవలను పురస్కరించుకుని శ్రీ వి. కృష్ణంరాజు శ్రీ షణ్ముఖి ఆంజనేయ రాజుకు సన్మానం జరుగుతుంది.

విశాఖ వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనలో గవర్నర్ శ్రీ టీ. అంజయ్య సమక్షంలో నాట్యాచార్య కోరాడ బృందం 20 సూత్రాల కార్యక్రమంపై "నవజీవనం" అనే నృత్య నాటకం కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ ఆధ్వర్యాన ప్రదర్శించినప్పటి చిత్రం

గ్రామాలలోని పేదలకై రాష్ట్ర కాంగ్రెస్‌లో ప్రత్యేక విభాగం

—శ్రీకాకుళంలో పి. సి. సి. కార్యదర్శి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, డిసెంబరు 19 — గ్రామీణ ప్రాంతాలలోని పేద వర్గాల అభ్యున్నతికోసం ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నిర్ణయించినట్లు పి. సి. సి. కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామయ్య మొన్న వ్యవసాయ కార్మికుల సదస్సులో ప్రసంగిస్తూ ప్రకటించారు.

గ్రామాలలోని పేదవర్గాలకు చెందిన పన్నకారు రైతులు వృత్తులవారు, వ్యవసాయ కార్మికుల జీవనపరిస్థితులు మెరుగు పర్చడానికై రాష్ట్ర కాంగ్రెస్‌లో ఏర్పాటయ్యే ఈ ప్రత్యేక విభాగం కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

వ్యవసాయ కార్మికుల సదస్సులో పంచాయతీ సమితుల అధ్యక్షులు వి. డి. ఓ.లు పాల్గొన్నారు.

గ్రామాలలోని దళితవర్గాల వారు తమ ప్రాంతాలలోని పన్నకారు, చిన్నరైతులను కుల వృత్తులవారిని దోచుకొంటున్నారని పి.సి.సి. కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామయ్య చెప్పారు.

రాష్ట్ర స్థాయిలో ఏర్పాటయ్యే ఈ ప్రత్యేక విభాగానికి ఒక కన్వీనర్‌ను నియమించడం జరుగుతుందని ఆయన అధ్యక్షతన ప్రధాన గ్రామీణ ప్రాంతాల పేదవర్గాల అభ్యున్నతికై దళితవాడిగా అమలు పర్చడానికి ఒక్క కార్యక్రమాన్ని తయారు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

సదస్సుకు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలోని మూడు అంశాల గురించి ప్రస్తావించి వాటి లక్ష్యం గ్రామాలలో, పెట్టె చాకిరీ, అంతమొందించడం, కనీస వేతనాలు అమలు పరచడం, గ్రామాలలోని పేద వర్గాలవారి ఋణ బాధను తొలగించడానికి మారటోరియం ద్వారా కృషి చేయడం అని అన్నారు.

పేదరికంతో సతమతమయ్యే గ్రామీణ ప్రాంతాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆయన తెలియచేస్తూ అందుకు కొత్త ఆర్థిక కార్యక్రమంలోని ఈ మూడు అంశాలను గ్రామాలలో తు. చ. తప్పకుండా అరవడం జరుగుతుందనిఅన్నారు.

సదస్సుకు హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ బుక్కలాపు ఉద్యాణదాసు మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమం అమలుకు తమ శాఖ ఉద్యోగులు తోడ్పడగలరని హామీ ఇచ్చారు.

కావలిలో నిఘా సిబ్బంది దాడులు

1,336 బస్తాల ఎరువుల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు. 19— నెల్లూరుకు చెందిన నిఘా సిబ్బంది ఇటీవల కావలిలోని ఒక ఎరువులదుకాణంలో నిల్వచేసి వివిధ రకాలకు చెందిన 1336 బస్తాల ఎరువులను స్వాధీనం చేసుకొన్నారు. వీటివిలువ 142 వేలు. ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టుచేశారు.

ఇద్దావురం సరిహద్దులలో విశాఖపట్నం నిఘా సిబ్బంది ఎనిమిది మంది స్మగ్లర్లను అరెస్టుచేసి 559 కె. జి.ల బియ్యాన్ని, ఒక సైకిల్‌ను, ఒక సైకిల్ రిక్షాని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని ఒరిస్సాకు అక్రమంగా తరలిస్తుండిగా పట్టుకున్నారు.

వడ్డెర నేరస్తుల ముఠాకు జైలు శిక్షలు

హైదరాబాద్, డిసెంబరు 19— హైదరాబాద్, మంత్రిపేట ప్రాంతాలలో 23 ఇళ్లలో జరిగిన దొంగతనాలకు బాధ్యులని అంటున్న వడ్డెర నేరస్తుల ముఠా ఒకదాన్ని నగర పోలీసులు అరెస్టు చేసి 12 వేల రూపాయల విలువగల ఆస్తులు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అదనపు డివిజన్ డివిజనల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జోషి ఈ అభియోగం నిరూపించారు. ఈ ముఠాకు జైలు శిక్షలు ఎదురాయి.

ప్రత్తిపాడులో ధాన్యం, పట్టివేత

తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు గ్రామంలో ఇటీవల ఒక రైస్‌మిల్లులో అకస్మికంగా దాడిచేసి 189 వేల రూపాయలు విలువగల ధాన్యం, బియ్యం పట్టుబడినట్టు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

అదే రోజు విశాఖపట్నం, నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలలో జరిగిన మూడు దాడులలో 21 వేల రూపాయల విలువగల బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

కర్నూలు జిల్లా కోయిలకుంట్లలో జిల్లా సహకార బ్యాంకి బ్రాంచి పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటయ్య ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి చిత్రం

కోయిలకుంట్లలో కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి బ్రాంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 19— ఇక్కడికి సుమారు పంద కిలోమీటర్ల దూరాన వున్న కోయిలకుంట్లలో ఏర్పాటైన కర్నూలు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి బ్రాంచిని శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య మొన్న ప్రారంభోత్సవంచేస్తూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన సంస్కరణలవల్ల పేదలకు ఎలాంటి ఉపకారం జరుగలేదని అంతే కాక దానివల్ల ధనికులు మరింత ధనవంతులు అయ్యారని, పేదలు నిరుపేదలయ్యారని అన్నారు.

కర్నూలు జిల్లాలోని ఈ ప్రాంతంలో పంటలు బాగా దెబ్బతిన్నాయని. ఇక్కడి రైతులకు జాతీయమైన బ్యాంకులు, సహకార సంస్థలు ఇపుడు సహాయపడడం అవసరం అని ఆయన చెప్పారు

జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ మాదన్న రైతులను ఆదుకొనడానికి ముందుకు రావాలని అన్నారు.

శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును బహుళార్థసాధక ప్రాజెక్టుగా మార్చాలని శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య కోరారు.

శ్రీశైలంప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా మార్చడం జరిగితే ప్రాజెక్టుకు చెందిన కుడి ఎడమ కాలువలవల్ల రాయలసీమలోని పెట్టు భూములకు నీటి వసతి ఏర్పడి పల్లపు సాగులోకి వస్తాయని శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.

సభలో జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ మాదన్న అధ్యక్షత వహించారు సభలో శ్రీ కె. అంకిరెడ్డి కాపున సభ్యుడు శ్రీ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడారు. శ్రీ ఉమా మహేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

మోసగాని అరెస్టు

హైదరాబాద్ డిసెంబరు 19—సి బి. ఐ. ఇన్‌స్పెక్టరునని చెప్పుకుని నగరంలో ఒక వార్తాశ్రమికపేరిట మోసంచేసినట్టు చెబుతున్న ఒక వ్యక్తిని నగర పోలీసులు అరెస్టుచేసి, (అడిషనల్ కస్టడీ) న్యాయస్థానం విచారణలోకి పంపించారు.

తప్పిపోయిన ఆ పార్శ్రామికవేత్త సోదరి ఆచూకీ తెస్తానని ఆ వ్యక్తి ఆయనను మోసంచేశాడట.

వేములవాడలో 8 లక్షలతో యాత్రికులకు 14 వసతిగృహాలు

—నిర్మాణానికి దేవస్థానం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, డిసెంబరు 19— కరీంనగర్ జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంవారు యాత్రీకుల సౌకర్యార్థం సుమారు ఎనిమిది లక్షల వ్యయంతో 14 రాకపోకలను నిర్మించనున్నట్టు దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ నరహరి, వెంకట్రేశ్వరులు తెలిపారు

నీరినిల్వ సమితిలో అధిక పరిహారం చెల్లింపు

వేములవాడ, డిసెంబరు 16— కరీంనగర్ జిల్లా నీరినిల్వ ఎంబాంకుమెంటు సమితిలో దాన్యా ఎంబంధ పథకంక్రింద అధిక దిగువ పరిహారం చెల్లించడానికి 8,200 హెక్టార్లలో, మొక్కజొన్నను అదనపు పంటగా 2 హెక్టార్లలో, జొన్న 120 హెక్టార్లలో, గోధుమ 160 హెక్టార్లలో సేద్యం చేయడానికి కృషి జరుగుతుందని సమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి తెలిపారు.

బాధితులకు విద్యుచ్ఛక్తి

వేములవాడ, డిసెంబరు 19—9 వేల రూపాయల వ్యయంతో గ్రామ మహిళా సమితికి విద్యుచ్ఛక్తి సరఫరాను కొత్త పథకంలో మంజూరుచేశారని. దుర్దంగిలో మరొక మహిళా సమితికి కూడా అదే మేరకు విద్యుత్ అందించడం జరిగినదని నీరినిల్వ విద్యుచ్ఛక్తి సహకార సంఘం చైర్మన్ ఎస్. కిషన్ ఇంజనీరు శ్రీ జి. రాజలింగం తెలియజేశారు.

మహారాష్ట్రలోని నీల కొర్సి నుంచి విద్యుచ్ఛక్తి సంఘానికి కడిపిన అక్టోబరులో 148 మంది సభ్యుల ద్వారా రు 4 780 ల వాటా ధనం. నవంబరులో 99 మంది సభ్యుల ద్వారా రు 3,140 ల వాటా ధనం సమకూరినదని అయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

యంత్రికి మెయింటెనెన్సు

వేములవాడ, డిసెంబరు 19— రాష్ట్రంలోని పలాడి అప్పర్ ప్రిబుపరీయోజనలో తెలుగు ఎండిపుల పోస్టులు లేనందున వారి స్థానంలో కెరంటీగ్రేడ్ టీచర్లు పోతిస్తున్నారని. దీనివలన రాష్ట్రఅధికార భాష అన్నతలక్ష్యం దెబ్బతినగలదని వేములవాడ సమితిఅధ్యక్షులు శ్రీ నరహరి భగవంతరావు ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పుచ్చలపల్లి వెంకట్రావుకు జగిత్యాలలో సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నారు.

ఇతర జిల్లాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ స్వంత జిల్లాలకు రావడానికి ఇటీవల ప్రభుత్వం ఎందాయితీ రాత పరీక్షలు అనుమతి పొందవలసినదే నిబంధనను సంబంధ తొలగించి, తిరిగి యథాతథంగా స్థానిక ఎందాయితీ రాత పరీక్షలకే తమ అభిప్రాయాలను అప్పగించవలసిన

"ఆంధ్రజ్యోతి"

సచిత్ర వారపత్రిక చదవండి

ముందుకు సాగిపోతూన్న ఈ కాలంలో జీవితంలోని సుఖసంతోషాల కోసం,

జండూబాం స్ట్రానెక్స్

(పురుషులకు ప్రత్యేకం) (ఉగవారికి, ఆదివారికి)

జండులో శక్తిని పెంపొందించే ఆయుర్వేద ఔషధాలన్నీ సరిగ్గా మేళవించబడ్డాయి. ఆ ద్రవ్యాలలో అశ్వగంధ, కౌంచ, చంద్రోదయ (మకరధ్వజ), మాతీఫల, శతావ, ఆదరక్ రసం, కౌంకిత, సింబర్ (నల్ల బప్పాలం), కస్తూరి & ఇలు మరియు ఇంకా ఎన్నో. వీటన్నింటిలో అనేకతరాల పాటు అనుసరించి ఉత్పాదన స్ట్రానెక్స్.

స్ట్రానెక్స్—వృద్ధాప్యంలోనూ, బలహీన పరిస్థితుల్లోనూ ఒక మహత్తరమైన వర ప్రసాదం.

10 మాత్రలుగల స్ట్రిప్ ప్యాకింగ్‌లో లభ్యమవుతుంది.

ZANDU

ది జండూ ఫార్మాస్యుటికల్ వర్క్స్ లిమిటెడ్, బొంబాయి-400 025

3 BROTHERS/TEL.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ

లాగింగు డివిజను — భద్రాచలం నాట్రు

టేకు, మారుజాతి కలప, పుల్ల లాట్ల వేలం నోటీసు

వేలము వేయు స్థలము	వేలము తేదీ	వేలానికి సంబంధించిన వివరములు
1 ఎదుట్ల కలప అమ్మకపు డిపో, భద్రాచలం (కలప అమ్మకము)	28-12-75 ఉ॥ 11-00 నుండి	230 ఘ. మీటర్ల టేకు మారుజాతి పుల్ల అసమాన లాట్లుగా సెలం. వారీగా అమ్మబడును.
2 —— do —— (పుల్ల అమ్మకము)	28-12-75 నా॥ 3-00 నుండి	730 ఘ. మీ. పుల్ల CWC XII అర్ల గోదాం కూపులో 730 లాట్లుగా ఏర్పరచబడినది. భద్రాచలం నుండి 34 కి.మీ. దూరము.

పాట వివరములు, షరతులు :- భద్రాచలం నాట్రు డివిజనల్ అటవీశాఖాధికారి, లాగింగ్ డివిజను, భద్రాచలం వారి నుండి నేరుగా పొందవచ్చును.

(సం) వి. పి. వెంకటేశ్వర్లు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
లాగింగ్, డివిజన్
భద్రాచలం నాట్రు.

భద్రాచలం.
9-12-1975

1579/Advt/75/17-12-75

టెక్స్‌మో

మోటార్ . పంపు సెట్లు

మోనోబ్లాక్ సెట్లు

TEXMO

టెక్స్‌మో ఇండస్ట్రీస్

జ్ఞానాంబికా యిన్‌పోస్టు • కోయంబత్తూరు 641029

వార్కు రోడ్, విజయవాడ-520001

4-3-129, హిల్‌స్ట్రీట్, సికింద్రాబాద్-500003

VSK-TI.701.TE.

నిజాంసాగర్ ఆయకట్టులో 38 వేల ఎకరాలకు నీరు

నిజామాబాద్ జిల్లా ఇరిగేషన్ బోర్డు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, డిసెంబరు 19— జిల్లా ఇరిగేషన్ బోర్డు సమావేశం కలెక్టరేటులో కలెక్టరు శ్రీ ప్రభాకరన్ అధ్యక్షతన మొన్న జరిగినది.

నిజాంసాగర్ అభివృద్ధికి తీసికుంటున్న చర్యలను వీరు సమీక్షించి తరువాత ప్రస్తుతం అమలులో వున్న జోన్‌లను బదులుగా క్రొత్త జోన్‌లను ఏర్పరచడానికి సమావేశంలో తీర్మానించారు.

చెరువు సాగుక్రింద వున్న 26 వేల ఎకరాల భూములకు, అదేవిధంగా పంటల క్రింద వున్న 12 వేల ఎకరాల భూములకు నీరాం సాగు నీరు ఇవ్వజాలనని బాధ్యత వీరు తీర్మానించారు.

దుర్భరాష్ట్రీకులు అడుగుతున్న పంపు సెట్లు అలాగే కాలువ లేదా ప్రాంతపు నిర్మాణాన్ని త్వరలోనే ప్రభుత్వం చేపట్టవలసిన నిజామాబాద్ కోరింది.

యువజన కాంగ్రెసు శిక్షణ శిబిరం

నిజామాబాద్, డిసెంబరు 19— జిల్లా యూత్ కాంగ్రెసు ఆధ్వర్యాన పట్టణంలో ఒక రెండు రోజుల శిక్షణ శిబిరం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే విధంగా ఏర్పాటు చేయడానికి తీర్మానించినట్టు నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. సత్యనారాయణ చెప్పారు.

లంచాల నిరసన

నిజామాబాద్, డిసెంబరు 19— ప్రభుత్వ పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు నిజామాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూపాయి చొప్పున లంచం తీసుకుంటున్నదని విడుదలయిన తీర్మానించిన ప్రకటనను వ్యతిరేకించారు. [illegible]

హెల్త్ మ్యూజియం

నిజామాబాద్, డిసెంబరు 19— స్థానిక బస్టాండు ప్రక్కన హైదరాబాదు నిజామాబాదు రోడ్డుగా వున్న హెల్త్ మ్యూజియంను అభివృద్ధి పరచడానికి, మరిమరిమరు లేకనాలుగు గదులను నిర్మించడానికి జిల్లా మెడికల్. హెల్త్ ఆఫీసరు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు.

వైద్యుల పాఠశాల

నిజామాబాద్, డిసెంబరు 19— స్థానిక శ్రీ నూతన వైద్య ఉన్నత పాఠశాల పాలకవర్గానికి ఇటీవల ఈ క్రింది వారు ఎన్నికయినారు :

శ్రీ మల్కా విశ్వనాథం— అధ్యక్షులు. శ్రీ నేత రామకృష్ణయ్యగారు ప్రధాన కార్యదర్శి. శ్రీ గలబాడ పండరీనాథ్ గారు సంయుక్త కార్యదర్శి. శ్రీ బెజగం వాగ్మారావుగారు, శ్రీ కొండి చంద్రశేఖర్ గారు సభ్యులుగా ఎన్నికయినారు. శ్రీ ఎం. గంగయ్య గారు కోశాధికారి.

జిల్లా కబడ్డీ సంఘం

నిజామాబాద్, డిసెంబరు 18— జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు ఇటీవల క్రింద కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

శ్రీ ఎ. దామోదర్ : అధ్యక్షులు శ్రీయుతులు అక్కల్ మొహియుద్దీన్ అన్సారి ఉపాధ్యక్షులు. కార్యదర్శి: శ్రీ ఎ. బి. కృష్ణారావు సంయుక్త కార్యదర్శులు : డి. దామోదర్, శ్రీ మాధవరావు గైకెలి. కోశాధికారి : శ్రీ బాలప్రసాద్.

నాటికల పోటీలు

హైదరాబాద్, డిసెంబరు 19— జంటనగరాల బాలోత్సవ నాటక సమితుల వారికి అన్నపూర్ణ ఆర్ట్స్ అండ్ సినీ టీమర్ వారు పట్ట హార్బీ 20, 21 తేదీలలో నాటికల పోటీలు నిర్వహించనున్నట్టు కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. మూర్తి ఒక ప్రకటన చేశారు.

ఈ నాటికలలో ప్రథమ బహుమతిగా 516, ద్వితీయ బహుమతిగా 316 తృతీయ బహుమతిగా 116 రూపాయలు ఇస్తారని అతడు తెలియజేశారు.

పోలీసు కమిషనర్‌గా శ్రీ కె. ఎన్. శ్రీనివాసన్

ఇంటెలిజెన్స్ శాఖ డి ఐ జి శ్రీ కె. ఎన్. శ్రీనివాసన్ 15వ తేదీన జంటనగరాల పోలీస్ కమిషనరుగా ఎడిపీ బాధ్యతలు స్వీకరించారు.

ప్రస్తుత ఇంటెలిజెన్స్‌శాఖ పోలీసుమహా రింటెండెంట్ శ్రీ కె. విజయరామారావు ప్రమోషన్‌పై ఆ శాఖ డి ఐ. జి. గా శ్రీ కె. ఎన్. శ్రీనివాసన్ స్థానంలో ఎడిపీ స్వీకారం చేశారు.

సివిల్ డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్‌గా శ్రీ కె. ఎ. నారాయణస్వామి. ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రత్యేక అధికారిగా (డి ఐ జి. హోదా) శ్రీ జగన్మోహన్ ఎడిపీబాధ్యతలు స్వీకరించారు

సంజీవయ్య జయంతి

వచ్చే ఫిబ్రవరి 14వ తేదీన సంజీవయ్య జయంతి ఉత్సవాలను జరిపేందుకు నిర్వహించాలని దామోదరం సంజీవయ్య స్మారక సంఘం సన్నాహాలు చేస్తున్నది.

ఈ సందర్భంగా సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞను తెలిపే ఉపన్యాసాలు. కవి సమ్మేళనం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు సంఘకార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు తెలియజేశారు. ఈ సందర్భంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను కూడా ఏర్పాటు చేస్తారు.

బస్సులలో టిక్కెట్లు లేని ప్రయాణీకుల వడ్డివేత

జంటనగరాలకు చెందిన సంచార న్యాయస్థానాలు నవంబరు 26నుంచి డిసెంబరు 10 వరకు నగరంలోని 905 ఆర్. టి. సి బస్సులను ఆకస్మికంగా తనిఖీచేసి టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయడం పట్టుబడిన వారిపై విలువకి ప్రయాణం చేయడం, కడుతున్న బస్సు ఎక్కడంవల్ల నేరాలు చేసిన 574 మంది ప్రయాణీకులను ప్రాసిక్యూట్ చేశారు. సంచార న్యాయస్థానాలు ఇప్పటి వరకు మొత్తం 23 384 మంది ప్రయాణీకులను ప్రాసిక్యూట్ చేశాయి.

వరి పైరును ఆకుచుట్టు పురుగు (నాముతెగులు) మరియు పచ్చ పురుగులనుండి రక్షించుటకు సెవిన్ 50 డబ్లు.పి మరియు సెవిమాల్ 40 ఎల్.వి. వాడండి

ఎకరమునకు 1 కిలోనుండి 1.25 కిలోలవరకు.

ఎకరమునకు 750 గ్రాములనుండి 1 కిలో వరకు

అధిక రక్షణ అధిక ఉత్పాదన

UNION CARBIDE

యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్

పోస్టు బాక్స్ - 138 గుంటూరు - 522003.

సెవిన్, సెవిమాల్ యూనియన్ కార్బయిడ్ కార్పొరేషన్ అం. స. రా. వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కులు

విపణివీధి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, డిసెంబరు 19—

బంగారం స్టాండర్డ్	541-50
వెండి (999)	1,117-00
(.916)	1,112-00

మద్రాసు, డిసెంబరు 19—

బంగారం స్టాండర్డ్ వదిగ్రాములు	557-00
వెండి కిలో	1,125-00
వదిగ్రాములు	11-55

చక్కెర

మద్రాసు, డిసెంబరు 19—

బండ కిలోలు ఇస్తా	408-00
	410-00

నూనె

వేరుశెనగ నూనె	575-00

ఇంటర్ యూనివర్సిటీ హాకీ పోటీలు

హైదరాబాద్, డిసెంబరు 19— మద్రాసులో జరుగుతున్న ఇంటర్—యూనివర్సిటీ దక్షిణమండలం హాకీ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ జట్టును రాజేంద్రనగర్ అగ్రికల్చరల్ కాలేజీ చెందిన శ్రీ వరంగాలు నాయుడు నాయకత్వం వహిస్తాడు.

ఈ జట్టులో ఈ క్రిందివారు వుంటారు: సి.హెచ్. రామకృష్ణయ్య, కె. కాయి ప్రకాశ్, బి. శేషగిరిరావు (స్వీపర్ కాలేజి, నూజివీడు), ఎస్.రమేష్ బి. విజాకరరెడ్డి, కె. నాగభూషణం, పి. హరి శ్చంద్రరెడ్డి, బి. గోవిందరెడ్డి, కె. ఎస్.చంద్రప్రభాకర్ (వెటర్నరీ కాలేజి, తిరుపతి), విజయమోహన్‌రెడ్డి, ఉదయశంకర్ (వెటర్నరీ కాలేజి, రాజేంద్రనగర్), ఎం. యాదవేంద్రసింగ్. (వెటర్నరీ కాలేజి, తిరుపతి)

నేడే తమిళనాడు, హైదరాబాద్ రంజీట్రోఫీ

మద్రాసు, డిసెంబరు 19— తమిళనాడు-హైదరాబాద్‌ల మధ్య రేపు ఇక్కడ చిదంబరం స్టేడియంలో ప్రారంభం కానున్న దక్షిణ మండలం రంజీ ట్రోఫి అత్యంత కీలకమైనది. వాకౌట్ నేటితో మద్రాసు ప్రవేశించాలంటే ఈ పోటీలో హైదరాబాద్‌పై పూర్తి విజయం సాధించవలసి వుంటుంది.

లోగడ జరిగిన రెండు పోటీలలో తమిళనాడుకు ఎనిమిది పాయింట్లురాగా, మూడు పోటీలలో హైదరాబాద్ 17 పాయింట్లు సంపాదించుకొన్నది.

ఈ పోటీలో హైదరాబాద్ గెలిచిన పక్షంలో తమిళనాడు ఛాంపియన్‌షిప్ పోటీకి అర్హత సంపాదించే ప్రశ్న లేదు. మొదటిఇన్నింగ్సు ఆధిక్యతతోనే హైదరాబాద్ 22 పాయింట్లు సంపాదించుకోవగలదు. అయితే ఈ స్కోర్ తమిళనాడు సంపాదించాలంటే పూర్తి విజయం సాధించవలసివుంటుంది.

దక్షిణ మండలం రంజీట్రోఫీ పోటీలలో తమిళనాడు అభిరిపోటీ కర్ణాటకలో బెంగుళూరులో జరుగుతుంది.

హైదరాబాద్ జట్టు ఎన్నిక ఈ క్రింది క్రీడాకారులనుంచి జరుగుతుంది.

ఎం. ఎల్. జయసింహ (కెప్టెన్), అబ్బాస్ అలీబేగ్, కె. జయంతిలాల్, ఎం.ఎ.కె. ఖలీల్, అజీజ్ అలీ, అబ్దుల్ హై, పి. కృష్ణమూర్తి, ఎం.వి.సరసింహారావు, జ్యోతిప్రసాద్, రాదునారాయణ్, విజయపాల్, మంతాత్‌హుస్సేన్, సి ఆర్. చంద్రన్, సులాన్ సలీమ్.

దులీప్ ట్రోఫీ సెమి—ఫైనల్స్

బొంబాయి, డిసెంబరు 19— దులీప్ ట్రోఫీ సెమి—ఫైనల్స్ నేడక్కడ నార్త్‌జోన్, సెంట్రల్‌జోన్‌ల మధ్య ప్రారంభమైనది. ఈ పోటీలో నేటి టి విరామ సమయానికి నార్త్‌జోన్ రెండువికెట్ల నష్టానికి 158 పరుగులు తీసింది.

నార్త్‌జోన్ కెప్టెన్ వినయ్‌లాంబాజోన్ గెలుచుకొని బ్యాటింగ్ ప్రారంభించారు.

శరీర సౌష్టవం పోటీలు

విజయవాడ, డిసెంబరు 19— ఆంధ్రప్రదేశ్ 1976 శరీరసౌష్టవ పోటీలు వచ్చే నెల 18 వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు టౌన్ మున్సిపల్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో జరుగుతాయి.

ఈ పోటీలలో ఉత్తీర్ణులయిన వారిని వచ్చే ఫిబ్రవరిలో కేరళ ఎర్నాకులంలో జరిగే "భారతశ్రీ" జాతీయ శరీర సౌష్టవం పోటీలకు రాష్ట్ర ప్రతినిధులుగా పంపుతారు.

ఆకాశవాణి

ఆదివారం, డిసెంబరు 21

విజయవాడ

మ॥ 2-10 అశ్వత్థ ప్రభాకరమూర్తి: గానం, ఎస్. సిహెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, చదలవాడ కృష్ణమూర్తి: మృదంగం. సా॥ 6-30 ఇదీ పరిష్కారం మల్లిబాబు కథానిక 8-00 పరవళితో దిని సమర్పణ: శ్రీనగనగరసింహస్వామి 8-15 సీతాపతిగారి సంసారం, 9-15 అంత్యవసర పరిస్థితి: రచయితల పాత్ర: చర్చ.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-40 మహిషాసురుడు: ఎస్. పెనుమాక. 8-30 షోడశ గణపతికీర్తనలు సమర్పణ: సికిందరాబాదు ప్రభుత్వ సంగీతకళాశాల ఉపాధ్యాయులు. మ॥ 1-30 అంతర్జాతీయ మహిళా సంవత్సర కార్యక్రమాల సమీక్ష—డాక్టరు ఎ. వనజాక్షి. 2-10బాలవినోదం. 3-00సంక్షిప్త శబ్దచిత్రం. సా॥ 7-15 యువకళాకుల అనుభవాలు: రూపకం. సమర్పణ: వై.జి. రెడ్డి. 7-45 రాష్ట్రంలో గ్రంథాలయాలు—మంత్రి డాక్టరు సిహెచ్. దేవానందరావు ప్రసంగం. 8-00 చిత్రసీమ. 8-30 డాక్టరు ఎస్. కె. యాదేవ్ అంగ్ల ప్రసంగం.

హైదరాబాద్ — బి

ఉ॥ 10-00 వెంకటేష్ గోదావరి: వేణువు. 8-35 సుగంధంగీత్: జైసులా లిద్దీన్.

7-05 కొల్లూరి సీతాకుమారి: వీణ సా॥ 6-10 ఎస్. బి. రూపవతి: గానం. 7-45 'విలువ'నాటిక. సమర్పణ: విధాన కళాభారతి సభ్యులు.

విశాఖపట్టణం

సా॥ 8-00 వేదం వెంకటరాయశాస్త్రి గారి శేముషి — దివాకర్ల రామమూర్తి ప్రసంగం.

కడప

ఉ॥ 7-45 ద్వారం వెంకటస్వామి నాయుడు. ద్వారం మంగతాయారు: వయొలిన్ యుగళం. 9-30 శ్రోతలు కోరిన పాటలు. మ॥ 12-40 రాయలసీమలో పారిశ్రామిక ప్రగతి: పరిచయాలతో కూర్చిన కార్యక్రమం. 1-10 చిత్రగీతి సా॥ 6-30 యువకులు—కొలమానాలు: కె. శంకరయ్యగారో పరిచయం. పరిచయకర్త: ఆర్. విశ్వనాథం.

మద్రాసు — ఎ

సా॥ 8-00 నగరంలో జరిగే సంగీత సభలనుంచి కొన్ని భాగాలు. 8-45 టి.ఎన్. కృష్ణన్: వయొలిన్.

మద్రాస్—బి

మ॥ 12-40 పాశ్చాత్య సంగీతం. 1-30 ఓ సీతకళ—సంక్షిప్త శబ్ద చిత్రం. రేడియో పరిజ్ఞాన: ఉమ

హక్కుదార్లు :— కృష్ణా : రత్నశ్రీ సినీ ఎంటర్‌ప్రైజెస్; గుంటూరు : మారుతీ ఎంటర్‌ప్రైజెస్; నెల్లూరు : నెల్లూరు సీరిం డిస్ట్రిబ్యూటర్స్; ఉభయ గోదావరి : విజయలక్ష్మి పిక్చర్స్, తాడేపల్లిగూడెం; వైజాగ్, శ్రీకాకుళం : S. R. పిక్చర్స్, తాడేపల్లిగూడెం; నైజాం : సోనా మూవీస్, హైదరాబాద్; సీడెడ్ : శ్రీ తిరుమలా పిక్చర్స్ రిలీజ్ (తూ శ్రీ బాలాజీ పిక్చర్స్.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao